

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 235 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం, 25, జులై 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# ఉద్యమ గళం.. ఉక్కుపిడికిలి !

నిరసనగలం నిప్పురవ్వలు

విద్యార్థి ఉద్యమాల దెబ్బకు దిగొచ్చిన కేంద్రం.

చర్చల అనంతరం దీక్ష విరమించిన సోనమ్.

విద్యార్థులను విచక్షణారహితంగా కొట్టించి చర్చలు పెట్టారు.

దేశాన్ని చుట్టుముట్టిన జంతర్ మంతర్ ధర్నా.

విదేశాల్లో ధర్నా ప్రభావం స్పష్టంగా కనిపించింది.

సీలకర్రలతో దాడులకు పాల్పడింది పోలీసులేనా.?

అంతర్ మదనంలో బిజెపి పార్టీ.

విద్యార్థుల డిమాండ్లను ... విడమర్చేనా...

డాక్టర్ బరిగెల శివ

డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

దేశవ్యాప్తంగా కొనసాగిన విద్యార్థి ఉద్యమం కేంద్ర ప్రభుత్వాన్ని చర్చలకు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిందని జై భీమ్ సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు. జంతర్‌మంతర్ వేదికగా నెలరోజులకు పైగా సాగిన ఆందోళన దేశవ్యాప్తంగా మాత్రమే కాక విదేశాల్లోనూ ప్రతిధ్వనించిందన్నారు. ఉద్యమాన్ని అణిచివేసేందుకు జరిగిన లాఠీచార్జీలు, పోలీసు చర్యలు విద్యార్థుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేకపోయాయని చెప్పారు. చర్చల అనంతరం నిరాహార దీక్షను సోనమ్ విరమించడం ఉద్యమానికి తొలి విజయ సంకేతమని అభివర్ణించారు. నీట్ అంశంలో బాధ్యులపై చర్యలు, విద్యార్థుల డిమాండ్ల అమలు, ఉద్యమకారులపై కేసుల ఉపసంహరణతో పాటు కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే చరిత్రను మలిచే శక్తిగా మరోసారి నిరూపితమయ్యాయని ఆయన వ్యాఖ్యానించారు.

- హైదరాబాద్, (జై భీమ్ డెస్క్)

## ప్రజా సేవకు గుర్తింపే క్యాబినెట్ హోదా..

### ఎమ్మెల్యే వేముల వీరేష్‌ను అభినందించిన డాక్టర్ బరిగెల శివ

2

సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడికి దక్కిన అరుదైన గౌరవం



## 20 ఏళ్లకు సరిపడా బొగ్గు నిల్వలు

విద్యుత్ డిమాండ్‌కు తగ్గట్లుగా ఏర్పాట్లు

క్షేత్రస్థాయి పర్యటనలతో సమీక్షిస్తున్నాం

భద్రాద్రి జిల్లా పర్యటనలో డిప్యూటి సిఎం భట్టి



6

## సైబర్ నేరాల నియంత్రణకు మరింత కట్టుదిట్టమైన చర్యలు

ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి రాష్ట్ర పోలీసు మహా నిర్దేశకులు సీవీ ఆనంద్

2




## రెడ్ల ఆధిపత్యంతో నలిగిపోతున్న దళిత ఎమ్మెల్యే

● దళితులకు అణిచివేత కొత్తేం కాదు ● నల్గొండ కాంగ్రెస్ వర్గాల్లో బగ్గుమన్న విభేదాలు ● దళిత ఎమ్మెల్యే మందుల సామేల్ ను అవమాన పరుస్తున్నారు ● పంతాలు వీడి ప్రజాభివృద్ధికి పాటుపడండి ● దళిత ఎమ్మెల్యేలపై కొనసాగుతున్న వేధింపులు.



హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-

నల్గొండ జిల్లా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డిల రాజ్యం అనుకుంటున్నారా? అంటూ ఒక్కసారిగా విరుచుకుపడిన దళిత ఎమ్మెల్యే మందుల సామేల్ తన జోలికి వస్తే ఊరుకునేది లేదంటూ కోమటిరెడ్డి సోదరులను హెచ్చరించారు. శుక్రవారం పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి దళిత ఎమ్మెల్యే నైన తనపై అనవసరంగా కోమటిరెడ్డి బ్రదర్స్ రాద్ధాంతం చేస్తున్నారని హెచ్చరించారు. పార్టీలు మారి కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రజలకు ఏ విధమైన సమాధానం ఇస్తారంటూ ఎమ్మెల్యే మందుల సామెల్ సూటిగా అడిగారు. కోమటిరెడ్డి బ్రదర్స్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్ ఒక్కసారిగా ఫైర్ అయ్యారు. కోమటిరెడ్డి బ్రదర్స్ మా గురించి ఎందుకు హీనంగా మాట్లాడుతున్నారు.. మీ దగ్గర చేతులు చాచి గెలవలేదు మేము అంటూ నిలదీశారు. రాజగోపాల్ రెడ్డి తుంగతుర్తి, నకిరేకల్ నియోజకవర్గాలు బాగాలేవు అని అంటున్నాడు.. ముందు మునుగోడులో నీది నువ్వు కడుక్కో అంటూ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని హెచ్చరించారు. మునుగోడులో అభివృద్ధి జరగలేదు, పరిస్థితి బాగాలేదని నాకు కూడా రిపోర్ట్ వచ్చింది.. రాజగోపాల్ రెడ్డి నాకు సమాధానం చెప్పాలి అంటూ నిలదీశారు. రాజగోపాల్ రెడ్డి బీజేపీలోకి పోయి, రాహుల్ గాంధీని తిట్టి, ఎన్నికలప్పుడు మళ్లీ కాంగ్రెస్‌లోకి వచ్చాడని ప్రజలకు తెలుసు అన్నారు. తనపై కోమటిరెడ్డి బ్రదర్స్ అసత్య ప్రచారాలు మానుకోకపోతే ముఖ్యమంత్రి ఫిర్యాదు చేస్తున్నట్టు హెచ్చరించడం జరిగింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## నేడు పరిగి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడిగా జాఫర్ పల్లి గ్రామ సర్పంచ్ మహేష్ కుమార్ ఎన్నిక



**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

ఈరోజు పరిగి పట్టణంలో పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి నివాసంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి, మండల సర్పంచులు అందరు కలిసి ఏకగ్రీవంగా జాఫర్ పల్లి గ్రామా సర్పంచ్ మహేష్ కుమార్ ను పరిగి మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మహేష్ కుమార్ మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథకంలో తీసుకుపోయే విధంగా, పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట రాములు సహకారంతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయి అభివృద్ధి పథంలో తీసుకుపోయేందుకు అనునిత్యం కృషి చేస్తానని, ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇల్లు కట్టించేందుకు ప్రతి కాలనీలో రోడ్ల నిర్మాణం పెద్ద ఎత్తున గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ మండల కమిటీలో సర్పంచుల సంఘం మండల ఉపాధ్యక్షుడిగా వి. గోపాల్ ప్రధాన కార్యదర్శిగా బాలరాజ్ కార్యదర్శిగా హరిచందర్ కోశాధికారి లక్ష్మీబాయి కార్యదర్శి శంకర్ కార్యవర్గ సభ్యులు కే. యాదమ్మ, మహమ్మద్ ఆయేషా బేగం జీ. అలవేలు, కే. కమలా భాయి, సోమగారి పులిందర్, సీ. వెంకటమ్మ, జె. ఎగ్ భూషణ్ రెడ్డి, ఉప్పరి సోని, జి. మంజుల, ధన్సింగ్, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరిగి మండల అధ్యక్షులు వెంకట్ రాములు పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజపుల్లారెడ్డి, పి ఎస్ సి ఎస్ డైరెక్టర్ నాగవర్ధన్, యూత్ కాంగ్రెస్ పరిగి పట్టణ అధ్యక్షులు గౌతం లను ఎన్నుకున్నారు.

# ప్రజా సేవకు గుర్తింపే క్యాబినెట్ హోదా..

## ఎమ్మెల్యే వేముల వీరేష్‌ను అభినందించిన డాక్టర్ బరిగెల శివ

**సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడికి దక్కిన అరుదైన గౌరవం**

**హైద్రాబాద్, 24 జూలై 2026(జై భీమ్ న్యూస్)**



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేష్‌ను ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ బరిగెల శివ ఆత్మీయంగా కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ హోదా కల్పిస్తూ అందించిన గౌరవానికి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బరిగెల శివ మాట్లాడుతూ, సామాజిక న్యాయం సాధన, అణగారిన వర్గాల అభ్యున్నతి, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎమ్మెల్యే వేముల వీరేష్ నిరంతరం అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేసే ప్రజానాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందుండే నాయకుడిగా వేముల వీరేష్ సేవలకు గుర్తింపుగానే రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ హోదా కల్పించడం అభినందనీయమైన విషయమని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు. ఈ గౌరవం ఆయనకు మాత్రమే కాకుండా ఆయనపై విశ్వాసం ఉంచిన ప్రజలకు కూడా దక్కిన గౌరవమని అభిప్రాయపడ్డారు. అనంతరం ఇద్దరూ రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ, సామాజిక పరిస్థితులు, ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ఆత్మీయంగా చర్చించారు. ప్రజలకు మరింత చేరువై వారి ఆశయాలకు అనుగుణంగా సేవలందించాలని డాక్టర్ బరిగెల శివ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేష్ ప్రజా జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సమాజ సేవలో మరింత గుర్తింపు పొందాలని కోరుతూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీ స్నేహపూర్వక, ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది.

## మోడీపై వ్యక్తిగత విమర్శలు సహించం

మెదక్,జూలై24(జై భీమ్ న్యూస్): ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదని బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ అన్నారు. నీట్ అంశాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ ఉపయోగించుకుంటోందని ఆరోపించారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా వద్ద బీజేపీ ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ.. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే చర్యలు తీసుకుని బాధ్యులను అరెస్టు చేసిందన్నారు. అనంతరం పరీక్షను తిరిగి నిర్వహించడంతో విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. నీట్ అంశాన్ని అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. దేశంలో అశాంతి సృష్టించే విధంగా కార్యక్రమాలకు పిలుపునివ్వడం బాధ్యతారాహిత్యమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై వ్యక్తిగత విమర్శలు చేయడం, ఆయన నివాసాన్ని ముట్టడించే ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడం సరైన విధానం కాదన్నారు. గతంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కూడా ప్రశ్నపత్రాల లీకేజీ ఘటనలు చోటుచేసుకున్నాయని గుర్తు చేశారు. జరిగిన తప్పులను సరిదిద్దాల్సింది పోయి, రాజకీయ లబ్ది కోసం నీట్ అంశాన్ని ఉపయోగిం చుకుంటున్నారని ఆరోపించారు.

# ఉద్యమ "గళం" ఉక్కు పిడికిలి

**నిరసనగలం నిప్పురవ్వలు**
**విద్యార్థి ఉద్యమాల దెబ్బకు దిగొచ్చిన కేంద్రం.**
**చర్చల అనంతరం దీక్ష విరమించిన సోనమ్.**
**విద్యార్థులను విచక్షణారహితంగా కొట్టించి చర్చలు పెట్టారు.**
**దేశాన్ని చుట్టుముట్టిన జంతర్ మంతర్ ధర్నా.**
**విదేశాల్లో ధర్నా ప్రభావం స్పష్టంగా కనిపించింది.**
**సీలకర్రలతో దాడులకు పాల్పడింది పోలీసులేనా.?**
**అంతర్ మదనంలో బిజెపి పార్టీ.**
**విద్యార్థుల డిమాండ్లను ... విడమర్చేనా......**
**డాక్టర్ బరిగెల శివ.**

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

భారతదేశ చరిత్రను తిరగరాసే ఉద్యమాన్ని చేపట్టిన దేశ యువతను అభినందించి తీరాలని డాక్టర్ బరిగెల శివ వాక్యానించారు.దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వేలాది మంది విద్యార్థులు శరీరాలకు రంధ్రాలు పడేలా దెబ్బలు తిన్నారని 33 రోజుల పాటు జరుగుతున్న ఉద్యమ తీవ్రతను ప్రపంచ దేశాలన్నీ సంఘీభావం తెలుపగా కేంద్ర ప్రభుత్వం బిజెపికి ఉన్నపాటుగా వణుకు పుట్టిందని పేర్కొన్నారు.విద్యార్థులు తలపెట్టిన ఉద్యమాలతో భయభ్రాంతులకు గురవ్వడమే కాకుండా ఇప్పటివరకు తిరుగులేదని డంకా భజన కొట్టుకున్న కేంద్ర ప్రభుత్వం ఒక్కసారిగా దిగివచ్చి కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధులతో చర్చలు జరిపి వాళ్ల ప్రధాన డిమాండ్లను నెరవేర్చేందుకు అంగీకరించడంతో 26 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తున్న సోనమ్ శు క్రవారం కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో కలిసి దీక్ష విరమించారని పేర్కొన్నారు.ఉద్యమ తీవ్రతను దేశం మొత్తం కలిసికట్టుగా సహకరిస్తుండగా నీట్ ప్రశ్న పత్రం లీకేజ్ విషయంలో జరిగిన లోపాలతో పాటు మరణించిన విద్యార్థులకు ఏ విధమైనటువంటి న్యాయం చేయబోతుందో కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా వెల్లడించాలని ధర్నా తలపెడుతున్న మేధావులు డిమాండ్ చేసినట్లు తెలుస్తుందన్నారు.32 రోజులపాటుగా ధర్నా నిర్వహించిన విద్యార్థుల మీద ఏ విధమైనటువంటి కేసులు కట్టకూడదని ప్రధాన డిమాండ్ గా కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచినట్లు తెలిపారు.కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని కేంద్ర ప్రభుత్వంతో జరిగిన చర్చల్లో విద్యార్థి మేధావులు మొండిపట్టుగా ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు.ఢిల్లీలో జరుగుతున్న ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేయడానికి ఉద్యమ తీవ్రతను తగ్గించడానికి ఉద్యమకారులను చెల్లాచెదరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఎన్నో రకాల ప్రయత్నాలు చేసిందని చివరకు దాడులు లాఠీచార్జీలు అన్ని రకాల ప్రయోగాలను ఉపయోగించిన పిదప ఉద్యమ తీవ్రత దేశ నలుమూలల వ్యాప్తి చెందడమే కాకుండా ప్రపంచ దేశాల్లో భారత దేశంలో జరుగుతున్న ఉద్యమాన్ని తలపిస్తూ నిరసనకారులు రోడ్లపైకి వచ్చి భారతదేశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు ధర్నాలు చేయడంతో కేంద్ర ప్రభుత్వం ఒక్కసారిగా అంతర్మాదంలో పడిందని ఏలాంటి దిక్కుతోచని పరిస్థితిలో విద్యార్థి మేధావులతో చర్చలకు అంగీకరించిందని ఒకరకంగా దీనిని విద్యార్థుల విజయంగా అభివర్ణించాల్సి ఉంటుందన్నారు.

**ఉద్యమ తీవ్రతకు విజయం దాసోహం..**

దేశ చరిత్రలో గాని ప్రపంచ చరిత్రలో గాని ఉద్యమాలతో సాధించని ఫలితం ఏదీ లేదంటూ విశ్లేషించారు.ప్రతి విజయం వెనక ఏదో రకమైన ఉద్యమ తీవ్రత ఉంటుందని గుర్తుచేశారు.ఉద్యమాన్ని అణిచివేయాలని జరుగుతున్న ప్రయత్నాలకు విభిన్న కోణంలో ఉద్యమ తీవ్రత పెరుగుతూనే వస్తుందని భారత దేశంలో అద్భుతమైన విజయాలన్నీ కరుడుగట్టిన ఉద్యమాలతోనే సాధ్యమైనాయని పేర్కొన్నారు.కేంద్ర మంత్రుల పిల్లలు బయట దేశాల్లో చదువుతూ దేశ విద్యార్థులను అపహస్యం పాలు చేస్తున్నారని అందువల్లనే కేంద్ర ప్రభుత్వ పెద్దలు భారతదేశ విద్యార్థులను చులకనగా చూస్తున్నారని మండిపడ్డారు.పద్ధతి తప్పుతున్న కేంద్ర ప్రభుత్వ పాలనను ఒక్కసారిగా మెడలువంచే ప్రయత్నం చేశారని అభినందించారు.12 సంవత్సరాల బిజెపి ప్రభుత్వంలో ఇంతటి నిక్కార్సైన ధర్నాను ఎప్పుడు చూడలేదన్నారు దేశంలో సాంకేతిక ఎన్నికల విధానాలను చేతిలో పెట్టుకొని ప్రభుత్వాన్ని ఏర్పరచుకుంటున్న బిజెపి ప్రభుత్వం దేశంలోని ఒక్కొక్క ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా నాశనం చేస్తుందని దేశ ప్రజలకు స్పష్టమైన అవగాహన ఏర్పడిందన్నారు.మణిపూర్ లాంటి రాష్ట్రంలో బీహార్ లాంటి రాష్ట్రంలో పశ్చిమబెంగాల్ లాంటి రాష్ట్రంలో మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రంలో గుజరాత్ లాంటి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రంలో ప్రజలపై జరుగుతున్న దాడులను అరికట్టడం ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల వల్ల కాలేకపోతుందని చట్టాలు న్యాయస్థానాలు పూర్తిగా ప్రభుత్వాల ఆధీనంలో పనిచేస్తున్నాయని అంతేకాకుండా ప్రభుత్వాలకు లోబడి పని చేస్తున్నాయని తీవ్రంగా హెచ్చరించారు.ఢిల్లీలోని జంతర్ మంతర్ ప్రాంతంలో జరిగిన ఉద్యమం దేశ యువతను పూర్తిస్థాయిలో కదిలింప చేయడమే కాకుండా అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలను వణుకు పుట్టేలా చేసిందని ??హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వ మైన బిజెపికి వ్యతిరేకంగా పనిచేస్తున్న ప్రతి సంస్థను దేశద్రోహుల్లాగా చిత్రీకరించే స్థాయికి బిజెపి ఆగడాలు చెలరేగిపోయినాయని జై భీమ్ సంస్థ మొదటి నుండి కేంద్ర ప్రభుత్వంపై నిష్పక్షపాతమైన వైఖరితో విశ్లేషణాత్మకమైన కథనాలను రాస్తూ దేశ ప్రజలకు అంకితం చేస్తుందన్నారు.ప్రజా విశ్వాసాలతో సంబంధం లేకుండా మేధావుల విశ్వాసాలతో సంబంధం లేకుండా విద్యార్థుల విశ్వాసాలతో సంబంధం లేకుండా కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ప్రతి వ్యవస్థను విచ్ఛిన్నం చేయడం కోసమే కేంద్ర ప్రభుత్వ ఆలోచనలు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు కేంద్ర ప్రభుత్వ పరిపాలన విధానాలు కొనసాగుతున్నాయని వాటన్నిటిని ఉన్నత స్థాయిలో పసిగట్టిన మేధావులంతా ఏకమై 32 రోజులపాటు ప్రపంచ స్థాయి ఉద్యమాన్ని తలపించారని కొనియాడారు.యువత తలుచుకుంటే ఎంతటి సాహసవంతమైన ఉద్యమాలనైనా చేయగలరని మరొకసారి నిరూపించి తీరారని అభినందించారు.ప్రాణ త్యాగాలను లెక్కచేయకుండా శరీరంపై కారుతున్న రక్తాలను పట్టించుకోకుండా విద్యార్థి మేధావుల ఒంటిలోనికి మేకులతో కూడిన కర్రలతో దాడులు చేయించి శరీరాలు రంధ్రాలు పడేలా



కొట్టించినప్పటికిని చెక్కుచెదరని విశ్వాసాన్ని చెక్కుచెదరని ధైర్యాన్ని చెక్కుచెదరని పట్టుదలను చెక్కుచెదరని ఆత్మ గౌరవాన్ని చెక్కుచెదరని పోరాటాన్ని చెక్కుచెదరని మనోధైర్యాన్ని కనపరచిన విద్యార్థి మేధావులకు సెల్యూట్ చేయాల్సిందే అన్నారు.ఒకానొక సందర్భంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి విద్యార్థుల ధర్నాలను అవమానపరిచేలా మాట్లాడినప్పటికీ ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు ఆత్మగౌరవాన్ని కోల్పోలేదు అన్నారు. ఇంతటి ఉద్యమ తీవ్రతకు దక్కాల్సిన అంతిమ ఫలితం ఏ విధంగా ఉంటుందో తెలియదు గానీ దేశం మొత్తం ఒక్కసారిగా ఢిల్లీ ప్రాంతంలోని జంతర్మంతర్ వైపు బాటపట్టారని యువతకు సహకరించడానికి పార్టీలకు అతీతంగా కులాలకు అతీతంగా మతాలకతీతంగా జాతులకతీతంగా దేశ యువత కదం తొక్కారని ఒక్కటై కదిలారని అభివర్ణించారు.కేంద్ర ప్రభుత్వం విద్యార్థులు తలపెడుతున్న ధర్నాపై ఎన్నో రకాల విష ప్రయోగాలను చేసినప్పటికిని విద్యార్థుల ఉద్యమాలు, విద్యార్థుల పోరాటాలు శక్తి వంచన లేకుండా కొనసాగడం వలన దేశాన్ని మొత్తం కదిలించగలిగినారని తెలిపారు.నిజాయితీ కలిగిన ఉద్యమాలకు బలమైన శక్తిసామర్థ్యాలు ఉంటాయన్న సంగతి ప్రతి ఒక్కరం గుర్తించాలన్నారు.యువత తలపెట్టిన ఈ ఉద్యమంలో దేశ భవిష్యత్తుకు రక్షణ లభిస్తుందని పూర్తిస్థాయి విశ్వాసాన్ని కనపరుస్తున్నామన్నారు.ఉద్యమాలతో సాధించుకునే విజయాలు చెక్కుచెదవని నిరంతరం కలకాలం నిలిచిపోయేలా ఉంటాయని విద్యార్థి మేధావులు వాటిని మరొక్కసారి నిరూపించారని గర్వపడుతూ తెలియజేశారు.

# సైబర్ నేరాల నియంత్రణకు మరింత కట్టుదిట్టమైన చర్యలు

**ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి రాష్ట్ర పోలీసు మహా నిర్దేశకులు సీవీ ఆనంద్**

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలను సమర్థవంతంగా అరికట్టేందుకు అన్ని స్థాయిల్లో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర పోలీసు మహానిర్దేశకులు సీవీ ఆనంద్,ఐపీఎస్ ఆదేశించారు. గురువారం రాష్ట్రంలోని పోలీసు కమిషనర్లు, జిల్లా పోలీసు సూపరింటెండెంట్లు, క్షేత్రస్థాయి అధికారులతో వీడియో సమావేశం నిర్వహించి సైబర్ నేరాల నియంత్రణపై సమగ్ర సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సైబర్ నేరాల నివారణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించడంతో పాటు ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్ మోసాలు, పెట్టుబడి మోసాలు, ట్రేడింగ్ యాప్‌ల మోసాలు, రుణ యాప్‌ల మోసాలు, యూపీఐ, ఓటీపీ, క్యూఆర్ కోడ్‌ల ద్వారా జరిగే మోసాలపై ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలని అధికారులకు ఆదేశించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సహాయవాణికి ఫోన్ చేయాలని లేదా జాతీయ సైబర్ నేరాల ఫిర్యాదు వేదిక ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. వెంటనే ఫిర్యాదు అందితే మోసపోయిన నగదును నిలిపివేసి బాధితులకు తిరిగి అందించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ప్రతి సైబర్ కేసును సాంకేతిక ఆధారాలతో క్షుణ్ణంగా దర్యాప్తు చేసి నిందితులను చట్టం ముందు నిలబెట్టాలని, పెండింగ్‌లో ఉన్న కేసులను నిరంతరం సమీక్షించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. వీడియో సమావేశంలో వనపర్తి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సునీతా రెడ్డి, ఐపీఎస్ జిల్లాలో నమోదైన సైబర్ నేరాల వివరాలను రాష్ట్ర పోలీసు మహా నిర్దేశకులు వివరించారు. సమావేశంలో జిల్లా పోలీసు అధికారులు, సైబర్ నేరాల విభాగం, జిల్లా నేరాల నమోదు విభాగం, ప్రత్యేక శాఖ, సమాచార సాంకేతిక విభాగం సిబ్బంది పాల్గొన్నారు. సైబర్ నేరాల నియంత్రణలో పోలీసుల కృషితో పాటు ప్రజల అప్రమత్తతే అత్యంత ప్రభావవంతమైన ఆయుధమని




రాష్ట్ర పోలీసు మహా నిర్దేశకులు సీవీ ఆనంద్ స్పష్టం చేశారు.

# సమతుల్య ఆహారం, జీవనశైలి, భావోద్వేగాలు, నిద్రతోనే సంపూర్ణ ఆరోగ్యం

## కేయూ వీసీ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి

**హన్మకొండ, 24 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

ఆహారం, జీవనశైలి, భావోద్వేగాలు, నిద్ర సమతుల్యంగా ఉన్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని, సహజ జీవన విధానాన్ని అలవర్చుకుని వైద్యుల అవసరం లేకుండానే ఆరోగ్యంగా, దీర్ఘాయుష్షుతో జీవించడమే ప్రకృతి వైద్య సారాంశమని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవాల సందర్భంగా విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో విశ్రాంత ఆచార్యులు ఆచార్య జి. రామేశ్వరం సారథ్యంలో నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ నేచురోపతి లైబ్రరీ అండ్ రీసెర్చ్ సెంటర్ 8వ వార్షికోత్సవం, నేచురోపతి పరిశోధన గ్రంథవ్యాస సూచికల ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఎ. సదానందం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వీసీ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం సేవలందిస్తున్న ఆచార్య జి. రామేశ్వరం సేవలు ప్రశంసనీయమని వీసీ కొనియాడారు. భారతీయ సంస్కృతిలో ఆహార నియమాలు, సహజ జీవన విధానానికి విశిష్ట స్థానం ఉన్నప్పటికీ వాటిని విస్మరించడం వల్లే జీవనశైలి వ్యాధులు పెరుగుతున్నాయని అన్నారు. కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రకృతి వైద్యం, సహజ జీవన విధానాల ప్రాధాన్యత ప్రపంచానికి స్పష్టమైందని, మానవాళి ఆరోగ్యానికి ప్రకృతి వైద్యం బలమైన ఆధారమని పేర్కొన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య టి. యాదగిరి రావు మాట్లాడుతూ, నేటి వేగవంతమైన జీవనశైలిలో సహజ



స్వీయ స్వస్థతపై ప్రజల్లో ఓపిక, విశ్వాసం తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యువతలో ప్రకృతి వైద్యంపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సమాజానికి ఉపయోగపడే వినూత్న పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ ఇన్‌చార్జి డైరెక్టర్ డా. జి.పి. ప్రసాద్ మాట్లాడుతూ, ఆచార్య జి. రామేశ్వరం సేకరించిన ప్రకృతి వైద్యానికి సంబంధించిన అరుదైన గ్రంథాలు, పరిశోధనా వ్యాసాలు, జర్నల్లు చరిత్ర పరిశోధకులకు విలువైన విజ్ఞాన సంపదగా నిలుస్తాయని అన్నారు. భారతీయ వైద్య వారసత్వాన్ని భావితరాలకు అందేలా పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవాల నేపథ్యంలో 11 నేచురోపతి పరిశోధన గ్రంథవ్యాస సూచికలను అతిథులు ఆవిష్కరించారు. ఆచార్య జి. రామేశ్వరం మాట్లాడుతూ, కాకతీయ విశ్వవిద్యాలయంతో కుదిరిన అవగాహన ఒప్పందం ద్వారా విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రకృతి వైద్య విధానాలు, వాటికి సంబంధించిన సాహిత్యాన్ని ప్రజలకు చేరవేయడమే తన లక్ష్యమని చెప్పారు. అనేక భారతీయ, విదేశీ భాషల్లోని అరుదైన గ్రంథాలను సేకరించి డిజిటలైజ్ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, ఆచార్య సి.హెచ్. సంజీవ్, కాకినాడ నేచర్ క్యూర్ సెంటర్‌కు చెందిన డా. వి. గోపి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డా. అంపశయ్య నవీన్, ఇండియన్ నేచర్ క్యూర్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డా. ధనలాల్ షింద్రే, ఆల్ ఇండియా నేచర్ క్యూర్ ఫెడరేషన్ కార్యదర్శి డా. అవధేశ్ కుమార్ మిశ్రా, సీసీఆర్‌వైఎన్ మాజీ పాలక మండలి సభ్యులు డా. జి. విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి లైబ్రరీ సైన్స్ విభాగాధిపతి డా. బి. రాధికా రాణి స్వాగతం పలకగా, ప్రజాసంబంధాల అధికారి డా. పృథ్వీరాజు వల్లాల వందన సమర్పణ చేశారు. బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేయూసీఈటీలో ఘనంగా ఎన్‌సీసీ బి, సి సర్టిఫికెట్ల ప్రదానోత్సవం

**హన్మకొండ, 24 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల (కేయూసీఈటీ)లో ఎన్‌సీసీ బి, సి సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎన్‌సీసీ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన క్యాడెట్లకు అతిథులు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమానికి 4 (టి) ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ గ్రూప్ కెప్టెన్ ఆశిష్ భాస్కర్ ధాంకే ముఖ్య అతిథిగా హాజరుకాగా, 4 (టి) ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్‌సీసీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వింగ్ కమాండర్ (ఏఓ) వినోద్ కుమార్ ఆర్య, కేయూసీఈటీ ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్. రమణ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రూప్ కెప్టెన్ ఆశిష్ భాస్కర్ ధాంకే మాట్లాడుతూ, క్యాడెట్లు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ప్రతిరోజూ తమ లక్ష్య సాధనలో సాధించిన పురోగతిని స్వయంగా సమీక్షించుకుంటే విజయాన్ని సులభంగా అందుకోవచ్చని తెలిపారు. వింగ్ కమాండర్ వినోద్ కుమార్ ఆర్య మాట్లాడుతూ, దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని, సమాజ సేవను బాధ్యతగా భావించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కేయూసీఈటీ ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్. రమణ మాట్లాడుతూ, విద్య,



వృత్తి, వ్యక్తిగత జీవితాల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచేలా కృషి చేయాలని క్యాడెట్లకు సూచించారు. కార్యక్రమానికి స్వాగతం పలికిన సీటీఓ డా. బి. అనిల్ కుమార్ మాట్లాడుతూ, సర్టిఫికెట్లు అందుకున్న ప్రతి క్యాడెట్ జీవితంలో ఏ రంగాన్ని ఎంచుకున్నా ఎన్‌సీసీ ధ్యేయవాక్యమైన ఐక్యత -- క్రమశిక్షణ" (యూనిటీ అండ్ డిసిప్లైన్)ను ఆచరణలో కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారెంట్ ఆఫీసర్ అనిల్ త్రిపాఠి, పీఐ స్టాఫ్ సభ్యులు శ్రీ అశోక్ కుమార్, అధ్యాపకులు, ఎన్‌సీసీ క్యాడెట్లు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం చివర్లో కృతజ్ఞతలు తెలియజేయడంతో సభ ముగిసింది.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**హన్మకొండ, 24 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ గురుకులాలు, ఈజీఎస్, స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్బీఎం) పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పంచాయతీరాజ్, టీజీఈడబ్ల్యూఐడీసీ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, వివిధ సంక్షేమ గురుకుల విద్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని అధికారులతో సమీక్షించారు. చేపట్టిన పనులు నిర్దేశిత గడువులో పూర్తి కావాలని, ఇంకా ప్రారంభం కాని పనులను వెంటనే గ్రౌండింగ్ చేసి వేగంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఇంకుడు గుంతల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించిన కలెక్టర్, ప్రతి అభివృద్ధి పనిలో స్పష్టమైన పురోగతి కనిపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో టాయిలెట్లు, ఇతర మౌలిక వసతులు, అంగన్‌వాడీ కేంద్రాల్లో చేపట్టిన నిర్మాణ పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో వేగం పెంచేందుకు అధికారులు ప్రతిరోజూ ఫాలోఅప్ నిర్వహించాలని, మహిళా సంఘాల వీవో భవనాల నిర్మాణాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ చాహత్ బాజ్ పాయి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఈఈ సైదుల్ రెడ్డి, టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ అరుణ్ కుమార్, పీఆర్ డీఈలు శ్రీనివాస్ రావు, శిరీష, యుగంధర్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ నిర్మల, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, సంక్షేమ గురుకులాల ఆర్సీవోలు, పంచాయతీరాజ్ ఏఈలు తదితర అధికారులు పాల్గొన్నారు.



## ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జిని ఖండిస్తూ కాకతీయ యూనివర్సిటీలో బీఆర్ఎస్వీ భారీ ర్యాలీ, దీక్ష




**హన్మకొండ, 24 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని నిరసిస్తూ, శ్రీమతి కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు శుక్రవారం కాకతీయ యూనివర్సిటీలో డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం మాట్లాడుతూ, జంతర్ మంతర్ వద్ద తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు ఆడ, మగ అనే తేడా లేకుండా లాఠీచార్జి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. విద్యార్థులు లేవనెత్తిన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. నీట్ పేపర్ లీకేజ్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే పదవి నుంచి తొలగించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే లాఠీచార్జి ఘటనలో మృతిచెందిన విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 కోటి చొప్పున పరిహారం అందించాలని కోరారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా ఓటు బ్యాంకు రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ నియామక, ప్రవేశ పరీక్షలకు సంబంధించిన పేపర్ లీకేజీలు పునరావృతం కావడం దేశ విద్యా వ్యవస్థకు అవమానకరమని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోనూ విద్యా వ్యవస్థను కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి వెళ్లేలా చేసే విధానాలను ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో ఇంటర్మీడియట్ మూల్యాంకన లోపాల కారణంగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు, టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ వంటి సంఘటనలను ప్రస్తావిస్తూ యువత, విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయడం బాధాకరమని అన్నారు. ఉచిత విద్య, ఉచిత వైద్యం ప్రతి ఒక్కరికీ అందాలంటే కల్వకుంట్ల కవిత ప్రతిపాదిస్తున్న పాంచజన్యం విధానమే సరైన మార్గమని డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నడిపెల్లి వెంకటేశ్వర్లు, బండారి సుమన్, మానుపాటి రమేష్, సుతేజ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీపై నిరసన తెలిపిన విద్యార్థులపై పోలీసుల చర్యలను ఖండించిన పి.డి.ఎస్.యూ






**హన్మకొండ, 24 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేయడం, టియర్ గ్యాస్ ప్రయోగించడాన్ని నిరసిస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) హనుమకొండ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీకి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, అవినీతిని వెలికితీయాలని, బాధ్యులను శిక్షించాలని కోరుతున్న విద్యార్థులపైనే బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను అణచివేయడానికి బదులుగా నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల ఆందోళనలకు మతం రంగు పులమడం తగదని, సమస్యను రాజకీయ కోణంలో కాకుండా విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా పరిష్కరించాలని సూచించారు. నీట్ అభ్యర్థులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థి సంఘాలతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే దేశవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు మరింత ఉద్ధృతమవుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చైతన్య, శివ, ఆదర్శ్, యోగి, భాను, రాజు, రిషికేష్ తదితరులు పాల్గొన్నారు.

## విదేశాల్లో ఉద్యోగాల పేరుతో మోసం

**హైదరాబాద్,జూలై24(జై భీమ్ న్యూస్):**

విదేశాల్లో ఉద్యోగాల పేరిట భార్యాభర్తలు పలువురిని మోసం చేశారు. తమను మోసం చేశారంటూ బాధితులు పోలీసులను ఆశ్రయించారు. విజయవాడకు చెందిన సౌజన్య, శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ హైదరాబాద్ సీసీఎస్‌లో ఫిర్యాదు చేశారు. బేగంపేటలో ఫ్లయింగ్ బోర్డర్ కన్‌స్టలెన్సీ ఏర్పాటు చేసి నిరుద్యోగులను టార్గెట్ చేశారని బాధితులు ఆరోపించారు. ఒక్కొక్కరి నుంచి రూ.4లక్షల నుంచి రూ.14లక్షల వరకు వసూలు చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2వేల మంది వరకు బాధితులు ఉంటారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదే తరహా కేసులో గతవారం విజయవాడలో వారిద్దరూ అరెస్టయ్యారని.. బెయిల్‌పై వచ్చి యువతను మోసం చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# భారత రక్షణకు ఆధునిక డ్రోన్ సాంకేతికత

**న్యూ ఢిల్లీ, 24 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

భారత రక్షణ, అంతర్గత భద్రత రంగాలను మరింత బలోపేతం చేయడానికి యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన ఇన్‌ఫోర్టెకార్ప్ సొల్యూషన్స్ లిమిటెడ్ మరియు ఏరో సొల్యూషన్స్ యూఏవీ లిమిటెడ్ సంస్థలు సంయుక్త వెంచర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించాయి. ఈ భాగస్వామ్యం ద్వారా భారత మార్కెట్‌కు అత్యాధునిక మానవరహిత వైమానిక వ్యవస్థలు (యూఏవీలు), కౌంటర్-డ్రోన్ సాంకేతికతలను అందించనున్నాయి. భారతదేశంలో రక్షణ, సరిహద్దు, అంతర్గత భద్రత అవసరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ఈ సంయుక్త వెంచర్ కీలకంగా మారనుంది. ఇన్‌ఫోర్టెకార్ప్ సంస్థకు ఉన్న రక్షణ రంగ అనుభవం, ఏరో సొల్యూషన్స్ యూఏవీ సంస్థకు ఉన్న అత్యాధునిక డ్రోన్ సాంకేతికత కలిసివచ్చి భారత రక్షణ వ్యవస్థకు ప్రపంచ స్థాయి పరిజ్ఞానాన్ని అందించనున్నాయి. ఈ భాగస్వామ్యం ద్వారా 'వెనమ్ ఇంటర్‌సెప్టర్ యూఏవీ' అనే అత్యాధునిక కౌంటర్-డ్రోన్ వ్యవస్థను భారతదేశానికి పరిచయం చేయనున్నారు. శత్రు లేదా అనుమతి లేని డ్రోన్‌లను వేగంగా గుర్తించి, వెంబడించి నిర్వీర్యం చేసే సామర్థ్యంతో రూపొందించిన ఈ వ్యవస్థ సైనిక స్థావరాలు, విమానాశ్రయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యుత్ కేంద్రాలు, ఇతర కీలక జాతీయ మౌలిక సదుపాయాల భద్రతలో కీలక పాత్ర పోషించనుంది. వెనమ్ ఇంటర్‌సెప్టర్‌తో పాటు నిఘా, సమాచార సేకరణ, సరిహద్దు, తీర ప్రాంత భద్రత, సముద్ర పర్యవేక్షణ, వ్యూహాత్మక రక్షణ కార్యకలాపాలు, మౌలిక సదుపాయాల తనిఖీలు,



విపత్తు నిర్వహణ, సహాయక చర్యలు, పర్యావరణ పర్యవేక్షణ వంటి అనేక రంగాలకు అనువైన ఆధునిక మానవరహిత వైమానిక వ్యవస్థలను కూడా ఈ సంయుక్త వెంచర్ ద్వారా అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ భాగస్వామ్యం కింద భారతదేశంలోనే సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, స్థానిక పరిశ్రమలతో భాగస్వామ్యాలు, తయారీ, వ్యవస్థల సమీకరణ, శిక్షణ, నిర్వహణ, మరమ్మతులు, విడిభాగాల సరఫరా వంటి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు సంస్థలు తెలిపాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమానికి మరింత బలం చేకూరడంతో పాటు భారత రక్షణ రంగంలో స్వదేశీ సామర్థ్యాలు మరింత పెరుగుతాయని పేర్కొన్నాయి. ఈ సందర్భంగా ఇన్‌ఫోర్టెకార్ప్ సొల్యూషన్స్ సహ వ్యవస్థాపకులు రాజు కీర్చిపల్లి, నీల చరణ్ మాట్లాడుతూ భారతదేశానికి అత్యాధునిక మానవరహిత వైమానిక వ్యవస్థలు, కౌంటర్-డ్రోన్ సాంకేతికతలను అందించేందుకు ఏరో సొల్యూషన్స్ యూఏవీతో భాగస్వామ్యం కుదుర్చుకోవడం సంతోషంగా ఉందన్నారు. స్థానిక పరిశ్రమలతో కలిసి పనిచేస్తూ స్వదేశీ సాంకేతిక సామర్థ్యాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఏరో సొల్యూషన్స్ యూఏవీ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, సీఈఓ స్టీవర్ట్ క్లిఫోర్డ్ మాట్లాడుతూ ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న కీలక రక్షణ మార్కెట్లలో భారత్ ఒకటని పేర్కొన్నారు. వెనమ్ ఇంటర్‌సెప్టర్‌తో పాటు తమ సంస్థ అభివృద్ధి చేసిన ఆధునిక మానవరహిత వ్యవస్థలను భారతదేశానికి అందించనున్నామని, దేశ రక్షణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దీర్ఘకాలిక సాంకేతిక, పారిశ్రామిక భాగస్వామ్యాలను నిర్మించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పీడీఎస్‌యూ ధర్నా





**వరంగల్, 24 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో విద్యా సంస్థల బంద్ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపులో భాగంగా వరంగల్ అశోక్ జంక్షన్‌లో పీడీఎస్‌యూ నాయకులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ, పేపర్ లీకేజీ ఘటనలకు బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యా సమస్యలపై నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి చేయడాన్ని ఖండించారు. పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు బోయినపల్లి అజయ్ మాట్లాడుతూ, విద్యార్థులపై బలప్రయోగం చేయడం తగదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని, లేకుంటే విద్యార్థి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు వంగేటి ప్రకాష్, రమణ, ప్రవీణ్, రజనీకాంత్, ప్రణయ్, మహేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజీపై కేయూలో విద్యార్థుల ఆందోళన

**ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేంత వరకు ఉద్యమం ఆగదు: కేయూ విద్యార్థి జేఏసీ చైర్మన్ బొచ్చు తిరుపతి**



**హన్మకొండ, 24 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

నీట్ పేపర్ లీకేజీ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ) విద్యార్థి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. తెలంగాణ వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌లో భాగంగా కేయూ ప్రధాన క్యాంటీన్ నుంచి రెండో గేటు వరకు విద్యార్థులు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం వరంగల్--కరీంనగర్ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కేయూ విద్యార్థి జేఏసీ చైర్మన్ బొచ్చు తిరుపతి మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీ ఘటనలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యలను ఖండించారు. ప్రధాని నరేంద్ర మోదీ విజయాలన్నింటినీ తమ ప్రభుత్వ ఘనతగా చెప్పుకుంటున్నారని, అయితే పేపర్ లీకేజీలు, విద్యార్థులపై దాడులు వంటి ఘటనలకు కూడా బాధ్యత వహించాలని అన్నారు. బీజేపీ పాలనలో పలుమార్లు పేపర్ లీకేజీలు జరిగాయని ఆరోపిస్తూ, వాటికి బాధ్యులెవరో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్‌ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మంద నరేష్, బీఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బోట్ల మనోహర్, ఏబీఎస్‌ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షుడు కుమ్మరి శ్రీనాథ్, ఎస్‌ఎస్‌యూ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎల్తురి సాయి కుమార్, డీఎస్‌యూ యూనివర్సిటీ కన్వీనర్ పెండ్యాల రాకేశ్‌తో పాటు విద్యార్థులు కృష్ణ, సౌజన్య, వినిత, సమత, వెన్నెల, ఉదయ్, అన్నమయ్య, సంజయ్, భరత్ తదితరులు, వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## దిగివచ్చిన బంగారం వెండి ధరలు

న్యూఢిల్లీ,జూలై24(జై భీమ్ న్యూస్): దేశీయంగా బంగారం, వెండి ధరలు తగ్గుముఖం పట్టాయి. దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల మేలిమి పసిడి ధర రూ.2 వేలు తగ్గుముఖం పట్టి రూ.1.47 లక్షలకు చేరింది. వెండి సైతం కిలోకు రూ.5 వేలు తగ్గి రూ.2.24 లక్షలకు చేరింది. గరిష్ఠాల వద్ద ట్రేడర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో రెండు లోహాల ధరలు తగ్గుముఖం పట్టాయని అనలిస్టులు పేర్కొంటున్నారు. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయానికి 10 గ్రాముల పసిడి ధర రూ.1.48 లక్షల వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ఔన్సు 4063 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. వెండి ఔన్సు 58.59 డాలర్ల వద్ద కొనసాగుతోంది. దేశీయంగా బంగారం కొనుగోళ్లు నెమ్మదించడంతో వీటి ధరలు ఒత్తిడి ఎదుర్కొంటున్నాయి. అంతర్జాతీయ పరిణామాలను గమనించినప్పుడు.

# నీట్ లీకేజీపై కేంద్రాన్ని నిలదీసిన బీఎస్పీ






**ధర్మేంద్ర ప్రధాన్‌తో పాటు ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్**

**హైద్రాబాద్, 24 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

నీట్ సహా వివిధ పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీల విషయంలో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలకు మాట్లాడే నైతిక హక్కు లేదని బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ విమర్శించారు. నీట్ ప్రశ్నపత్రాల లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పాటు ఆయనకు మద్దతుగా నిలుస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ కూడా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ బీఎస్పీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన శాంతియుత నిరసన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన ధర్నాలో ఇబ్రాం శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 26 రోజులుగా ప్రజాస్వామ్యబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులకు బీఎస్పీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులపై జాతీయ భద్రతా చట్టం (ఎన్‌ఎస్‌ఎ) ప్రయోగించడాన్ని తీవ్రంగా ఖండించిన ఆయన, ఎలాంటి నేరచరిత్ర లేని విద్యార్థులపై ఇలాంటి కఠిన చట్టాలను ప్రయోగించడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి అని పేర్కొన్నారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేసిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేసి, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఘటనపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో జరిగిన టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారానికి అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలని ఆయన అన్నారు. గతంలో టీఎస్‌పీఎస్సీ లీకేజీలపై ఆందోళన చేసిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకుందో ప్రజలకు వివరించాలని కోరారు. పేపర్ లీకేజీల కారణంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటోందని, కొంతమంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిపోయి, ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల పేరుతో సమస్యను సాగదీయడం సరైన విధానం కాదన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఏ), 19(1)(బి) కల్పించిన వాక్ స్వాతంత్ర్యం, శాంతియుతంగా సమావేశమయ్యే హక్కులను ప్రభుత్వాలు గౌరవించాలని ఆయన సూచించారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు పేపర్ లీకేజీల విషయంలో ద్వంద్వ ప్రమాణాలను విడనాడాలని, దేశంలో రాజకీయాల కంటే విద్యా విధానం, శాస్త్రీయ దృక్పథం, ప్రపంచంతో పోటీ పడే విద్యా వ్యవస్థ నిర్మాణంపై చర్చ జరగాలని కోరారు. విద్యార్థులకు లాఠీలు కాదు -- న్యాయం కావాలి. పేపర్ లీకేజీలు కాదు -- పారదర్శకమైన పరీక్షలు కావాలి. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాలి అని ఇబ్రాం శేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీరాంకృష్ణ, చీఫ్ జోన్ ఇన్‌చార్జ్ దాగిల్ల దయానంద్‌రావు, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుండెల ధర్మేందర్, బానోత్ రవీందర్ నాయక్, కోశాధికారి ప్రణయ్‌తో పాటు హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# ఎస్ఐఆర్ సర్వేను గడువులోగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

**వరంగల్, 24 జూలై 2026(జై భ్ట?యువమ్ న్యూస్)**

వరంగల్ జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (సర్ --స్పెషల్ ఇంటెన్షవ్ రివిజన్ ) ప్రక్రియను జిల్లా కలెక్టర్ డా. సత్య శారద క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గురువారం ఎల్‌బీ నగర్, చార్‌బౌలి ప్రాంతాల్లో ఇంటింటికీ జరుగుతున్న ఓటరు సర్వేను సందర్శించి, నమోదు ప్రక్రియను పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. సర్వే పనులను వేగవంతం చేసి ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఒక్క అర్హుడూ జాబితా నుంచి మిగిలిపోకుండా ఇంటింటి సర్వేను అత్యంత క్షుణ్ణంగా నిర్వహించాలని సూచించారు. సర్వే నిర్వహిస్తున్న బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ, వారి వివరాలను ఖచ్చితత్వంతో నమోదు చేయాలని తెలిపారు. ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు, నిర్లక్ష్యం లేదా పారదర్శకత లోపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతం కావాలంటే రెవెన్యూ అధికారులు, బీఎల్‌వోలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల సహకారంతో సర్వేను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, వరంగల్ తహసీల్దార్ శ్రీకాంత్, సంబంధిత రెవెన్యూ అధికారులు, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యామ్నాయ పంటల సాగును విస్తృతం చేయాలి






**ఆగస్టు 30 నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫాంలు అందించాలి: రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**

**హన్మకొండ, 24 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలో నెలకొన్న సూపర్ ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటి వినియోగంతో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను విస్తృతంగా ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అలాగే ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులందరికీ ఆగస్టు 30 నాటికి రెండు జతల నాణ్యమైన యూనిఫాంలు అందజేయాలని సూచించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిశోర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, సెర్ప్ సీఈవో దివ్యతో కలిసి నిర్వహించిన జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. సమావేశంలో సంజయ్ జాజు మాట్లాడుతూ, జూలై 27 నుంచి 29 వరకు రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లో నిర్వహించే విత్తన మేళాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. కంది, పెసర, మినుములు, అలసందలు, పొద్దుతిరుగుడు, చిరుధాన్యాలు, కూరగాయల వంటి తక్కువ నీటితో సాగయ్యే పంటలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల విద్యార్థులకు అందించే యూనిఫాంల తయారీలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వస్త్రాల సరఫరా నుంచి కుట్టు పనుల వరకు ప్రతి దశను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

**కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సమీక్ష..**

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వరి, పత్తి వంటి అధిక నీటి అవసరమున్న పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇందుకోసం వ్యవసాయ శాఖ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గ్రామాల వారీగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. కంది, పెసర, మినుములు వంటి పప్పుధాన్యాల సాగు వల్ల కలిగే ప్రయోజనాలపై కరపత్రాలు రూపొందించి రైతులకు పంపిణీ చేయాలని, రైతు వేదికలను సమర్థవంతంగా వినియోగించి విత్తన మేళాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆగస్టు 30 నాటికి రెండు జతల నాణ్యమైన యూనిఫాంలు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న, డీఆర్‌డీఓ మేన శ్రీను, జడ్పీ సీఈవో శేషాద్రి, డీఈవో గిరిరాజ్ గౌడ్, అదనపు డీఆర్‌డీఓ వెంకటేశ్వర్లు, సీపీవో సత్యనారాయణ రెడ్డి, డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య, మెప్మా పీడీ రాజేశ్వర్, ఇరిగేషన్ ఈఈ మంగీలాల్, డీఎల్పీవో గంగా భవాని, వ్యవసాయ శాఖ ఏడీ ఆదిరెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి కమలాకర్ రెడ్డి, జీడబ్ల్యూఎంసీ ఎంహెచ్‌వో డాక్టర్ రాజేష్, డీపీఎం రాజేంద్ర ప్రసాద్‌తో పాటు వివిధ గురుకుల విద్యాసంస్థల అధికారులు పాల్గొన్నారు.

## రూ.25 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్



**అనంతపురం, 24 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

అనంతపురం జిల్లా దేవాదాయ శాఖలో అవినీతిని అరికట్టే చర్యల్లో భాగంగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నిర్వహించిన దాడుల్లో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ రూ.25 వేల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. పుట్లూరు మండలం రామలింగేపల్లి గ్రామంలోని ఆలయ నిర్మాణం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రూ.10 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఇందులో తొలి విడతగా రూ.2 లక్షలు విడుదల చేసేందుకు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి నుంచి రూ.25 వేల లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. దీంతో వెంకట్రామిరెడ్డి ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. వారి సూచనల మేరకు లంచం అందజేస్తుండగా ఏసీబీ అధికారులు ఆకస్మికంగా దాడి చేసి మల్లికార్జున ప్రసాద్‌ను రెడ్ హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం సంబంధిత కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహించి కీలక పత్రాలు, ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న మల్లికార్జున ప్రసాద్ ఏసీబీకి చిక్కడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఆయనపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

## అధిక లాభాల పేరుతో కుచ్చుటోపీ

హైదరాబాద్,జూలై24(జై భీమ్ న్యూస్): అధిక లాభాల ఆశ చూపించి మోసం చేసిన ఘటన హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చింది. జిబిఇఎక్స్ టెక్నోకార్ట్ సీఈఓపై మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్టుబడి పేరుతో మోసం జరిగిన ఘటనపై కేసు నమోదైంది. జూబ్లీహిల్స్‌కు చెందిన శ్రీకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఈఓ చిక్కాల రాజా రామ్ మోహన్ రావుపై పోలీసులు కేసు నమోదు చేశారు. తన కంపెనీలో పెట్టుబడి పెడితే నెలకు 3 శాతం లాభాలు వస్తాయని, మూడు నెలల్లో అసలు మొత్తాన్ని తిరిగి చెల్లిస్తానని నమ్మించి పెట్టుబడి పెట్టేలా ప్రేరేపించినట్లు బాధితుడు ఆరోపించారు. జాఅ౼, క్రిప్టో ట్రేడింగ్ ద్వారా భారీ లాభాలు వస్తాయని చెప్పి తనను ఆకర్షించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. నిందితుడి మాటలు నమ్మిన శ్రీకర్ బ్యాంకులో బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి రూ.8 లక్షలు పెట్టుబడిగా ఇచ్చినట్లు తెలిపారు. మొదట 45 రోజుల పాటు రోజుకు రూ.2,280 చెల్లించిన నిందితుడు.. అనంతరం చెల్లింపులు నిలిపివేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**వరంగల్, 24 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండలోని శ్రీ భద్రకాళి దేవస్థానంలో జరుగుతున్న శాకంభరీ నవరాత్ర మహోత్సవాలు శుక్రవారం పదవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. శుక్రవారం కావడంతో పాటు శుక్ర యోగం కూడా ఉండటంతో పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు మాట్లాడుతూ, జ్యోతిష్యశాస్త్రం ప్రకారం దశమి తిథికి అధిదేవత యముడని, దశమహావిద్యలలోని కాళీ క్రమాన్ని అనుసరించి ఈ రోజున నీలా అమ్మవారిని ఆరాధిస్తారని తెలిపారు. యముని సంహారశక్తిగా భావించే నీలా అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించిన వారికి అపమృత్యు భయం తొలగి, దీర్ఘాయుష్షు, ఇహపర సౌఖ్యాలు కలుగుతాయని చెప్పారు. అలాగే షోడశీ క్రమాన్ని అనుసరించి ఈ రోజుకు అధిదేవతగా నిత్యా దేవిని ఆరాధిస్తారని, ఆమె భక్తులకు శాశ్వత ఆనందాన్ని ప్రసాదిస్తుందని వివరించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక క్యూలైన్లు, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈఓ) శ్రీమతి రామల సునీత తెలిపారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కుటుంబ సమేతంగా శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు ఆయనకు ఘనస్వాగతం పలికి, పూజల అనంతరం వేదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయంలో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మాడవీధులు, రాజగోపురం నిర్మాణ పనులకు సంబంధించిన ప్రణాళికలను కుడా అధికారి అజిత్ రెడ్డి, ఈఓ రామల సునీత, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు కలిసి ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ వరుణ్, దేవాలయ సిబ్బంది హరినాథ్, కృష్ణ, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.



## అంబాల ప్రభుత్వ పాఠశాలలో కేటీఆర్ జన్మదినం సందర్భంగా విద్యా సామగ్రి పంపిణీ




**కమలాపూర్, 24 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని కమలాపూర్ మండల ఉపసర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు బోయిని శ్రావణ్ యాదవ్ ఆధ్వర్యంలో అంబాల గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్)లో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బోయిని శ్రావణ్ యాదవ్ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యనే ఆయుధంగా భావించి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. కేటీఆర్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించడం ఆనందంగా ఉందని, విద్యార్థులను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన నాయకులు గండ్రకోట శ్రావణ్, బోయిని కార్తీక్, ఎర్రగొల్ల అజయ్, బోయిని నితిన్, కూకట్ల అజయ్, బోయిని గణేష్, గండికోట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## టీబీ నిర్మూలనకు సీఎస్ఆర్ నిధుల సమీకరణపై కలెక్టర్ దృష్టి

**నిక్షయ్ మిత్రల సహకారంతో టీబీ రోగులకు పోషకాహార కిట్లు**



**హన్మకొండ, 24 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లాలో టీబీ నిర్మూలన కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు టీబీ రోగులకు పోషకాహార భరోసా కల్పించేందుకు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధులను సమీకరించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులకు సూచించారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్-2.0లో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిక్షయ్ మిత్రల గుర్తింపు, సీఎస్ఆర్ నిధుల సమీకరణ, టీబీ రోగులకు పోషకాహార (ఫుడ్ బాస్కెట్) కిట్ల పంపిణీపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. టీబీ నిర్మూలనలో ప్రభుత్వ యంత్రాంగంతో పాటు సమాజ భాగస్వామ్యం కూడా కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేట్ సంస్థలు, పరిశ్రమలు, బ్యాంకులు, స్వచ్ఛంద సంస్థలు తమ సీఎస్ఆర్ నిధులను వినియోగించి నిక్షయ్ మిత్రలుగా ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. జిల్లాలోని అర్హులైన టీబీ రోగులను గుర్తించి, చికిత్స పూర్తయ్యే వరకు వారికి క్రమం తప్పకుండా పోషకాహార కిట్లు అందేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. నిక్షయ్ మిత్రల నమోదును వేగవంతం చేయడంతో పాటు సంబంధిత శాఖలు, పరిశ్రమలు, బ్యాంకులు, స్వచ్ఛంద సంస్థలతో సమన్వయం పెంచి సీఎస్ఆర్ భాగస్వామ్యాలను విస్తరించాలని కలెక్టర్ సూచించారు. టీబీ రోగులకు పోషకాహార కిట్ల పంపిణీ, నిక్షయ్ మిత్రల నమోదు, సీఎస్ఆర్ నిధుల వినియోగంపై ప్రతి నెలా పురోగతిని సమీక్షించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా క్షయ నిర్మూలన కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయడమే లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్పయ్య, రాష్ట్ర నిక్షయ్ మిత్ర ప్రోగ్రామ్ అధికారి వేము కుమార్ కారంపూడి, ఇన్‌చార్జి జిల్లా క్షయ నియంత్రణ అధికారి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సోషల్ జస్టిస్ సంస్థ ఎల్బీనగర్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా కలకొండ శాంసంగ్ నియామకం

**హైద్రాబాద్, 24 జూలై 2026(జై భీమ్ న్యూస్)**



హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ నియోజకవర్గంలో హోమం అండ్ కన్స్యూమర్ ప్రొడక్షన్ సోషల్ జస్టిస్ సంస్థ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి హోమం అండ్ కన్స్యూమర్ ప్రొడక్షన్ సోషల్ జస్టిస్ సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ పడిదల ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంస్థలో పనిచేసే ప్రతి ఒక్కరూ నిజాయితీతో సేవలందిస్తూ, పేదలు మరియు అవసరమైన వారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సమాజ సేవే సంస్థ ప్రధాన లక్ష్యమని, సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా హోమం అండ్ కన్స్యూమర్ ప్రొడక్షన్ సోషల్ జస్టిస్ సంస్థ ఆర్గనైజింగ్ సెక్రటరీగా కలకొండ శాంసంగ్‌ను నియమించారు. ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. సంస్థ అభివృద్ధికి కృషి చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని కలకొండ శాంసంగ్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సంస్థకు చెందిన నాయకులు, సభ్యులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem

# 20 ఏళ్లకు సరిపడా బొగ్గు నిల్వలు





విద్యుత్ డిమాండ్‌కు తగ్గట్లుగా ఏర్పాట్లు
క్షేత్రస్థాయి పర్యటనలతో సమీక్షిస్తున్నాం
భద్రాద్రి జిల్లా పర్యటనలో డిప్యూటీ సీఎం భట్టి

**భద్రాద్రి కొత్తగూడెం,జూలై24(జై భీమ్ న్యూస్) :**

సింగరేణి బొగ్గు బ్లాకులు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళితే సంస్థ ఉనికికే తీవ్ర ప్రమాదమని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. భద్రాద్రి జిల్లా పర్యటనలో ఆయన మాట్లాడుతూ, గతంలో వేలంలో పాల్గొనకపోవడం వల్లే రెండు బొగ్గు బ్లాకులు ప్రైవేటు పరం అయ్యాయని, తమ ప్రభుత్వం వచ్చాక ఈ పరిస్థితిని మార్చి సింగరేణిని వేలం పాటల్లో పాల్గొనేలా అనుమతులు ఇచ్చామని తెలిపారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా రాబోయే 20 సంవత్సరాలకు సరిపడా బొగ్గు నిల్వలు ఉండేలా పక్కా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అందులో భాగంగానే ఈ క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేరుకుపోయిన బకాయిలను తాము అధికారంలోకి వచ్చాక సమన్వయంతో సరిచేస్తున్నామని స్పష్టం చేశారు. పదేళ్ల క్రితం బిఆర్ఎస్, బిజెపిలు అధికారంలో ఉన్నప్పుడు నోరు మెదపకుండా, తాడిచెర్ల బ్లాక్‌ను అడ్డుపెట్టుకుని ఇప్పుడు సింగరేణిపై నకిలీ ప్రేమ ఒలకబోస్తున్నారని, ఈ విషయాన్ని కార్మికులు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో థర్మల్ విద్యుత్ కేంద్రాల డిమాండ్‌కు తగ్గట్టుగా సరైన ప్రణాళికలు రూపొందించకపోవడం వల్లే నేడు తీవ్ర బొగ్గు కొరతను ఎదుర్కోవాల్సి వస్తోందని భట్టి విక్రమార్క ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జరిగిన పొరపాట్లు మళ్లీ పునరావృతం కాకుండా తమ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఓపెన్ కాస్ట్ బొగ్గు గనిని భట్టితదితరులు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. గనిలోకి స్వయంగా వెళ్లి బొగ్గు నాణ్యతను పరిశీలించి, బొగ్గు ఉత్పత్తి, గని పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించాను. రాష్ట్ర భవిష్యత్ ఇంధన అవసరాలను దృష్టిలో ఉంచుకుని,



వేలం ప్రక్రియలో చురుగ్గా పాల్గొని కొత్త బొగ్గు బ్లాకులను సొంతం చేసుకోవాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. తాడిచెర్ల బొగ్గు బ్లాక్ సింగరేణికి కేటాయించడం శుభపరిణామం. అలాగే భవిష్యత్ అవసరాల దృష్ట్యా పీకే ఓసీ డిప్ సైడ్ బ్లాక్ కూడా సింగరేణికే దక్కేలా మన ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని హామీ ఇస్తున్నట్లు వెల్లడించారు. సింగరేణి ప్రయోజనాల పరిరక్షణెళి మన ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని భట్టి అన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

యువత డ్రగ్స్‌కు బానిస కావద్దు: సీఐ నవీన్ యాదవ్



**కమలాపూర్, 24 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

సమాజంలో పెరుగుతు న్న మాదకద్రవ్యాల వినియో గాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహ రించాలని, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి తమ లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని కమలాపూర్ సీఐ నవీన్ యాదవ్ పిలుపునిచ్చారు. తెలంగాణ వాణి దినపత్రిక ఆధ్వర్యంలో కమలాపూర్‌లో నిర్వహించిన డ్రగ్స్ నిర్మూలన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇన్స్పెక్టర్ నవీన్ యాదవ్ మాట్లాడుతూ, డ్రగ్స్‌కు బానిసైన వారి జీవితాలు అంధకారంలోకి వెళ్లిపోతాయని, చెడు స్నేహాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, లక్ష్యాలపై దృష్టి పెట్టాలని యువతకు సూచించారు. డ్రగ్స్ విక్రయం, రవాణా, వినియోగంపై పోలీసులు రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ఎస్ఐ మధు మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా ఆర్థిక పరిస్థితిని కూడా దెబ్బతీస్తాయని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని తమ భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసుకోవాలని సూచించారు. ప్రముఖ సైకాలజిస్ట్ బైరి నరేష్ మాట్లాడుతూ, మత్తు పదార్థాలు వ్యక్తి ఆలోచనా విధానం, కుటుంబ సంబంధాలు, సామాజిక జీవనాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయని చెప్పారు. మత్తు వ్యసనం కారణంగా అనేక కుటుంబాలు ఛిన్నాభిన్నం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, విజ్ఞానాన్ని ఆయుధంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వాణి ఎడిటర్ జెరిపోతుల సంపత్ మాట్లాడుతూ, డ్రగ్స్ సమస్యను కేవలం పోలీసు శాఖ లేదా ప్రభుత్వం మాత్రమే అరికట్టలేదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా, యువత అందరూ కలిసి పనిచేస్తేనే మాదకద్రవ్యాల రహిత సమాజం నిర్మించవచ్చని అన్నారు. యువత కలలను కాపాడాలంటే ప్రతి ఒక్కరూ డ్రగ్స్‌కు “నో” చెప్పాలని, డ్రగ్స్ నిర్మూలనలో సమాజంలోని ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. సీఓ శేషాద్రి మాట్లాడుతూ, విద్యార్థుల జీవితాలు ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలంటే మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ, మండలంలో డ్రగ్స్ చొరబడకుండా అన్ని చర్యలు తీసుకుంటామని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ ఎంపీడీఓ గుండె బాబు, డిప్యూటీ ఎంఆర్ఓ సత్యనారాయణ, ఆర్ఐ సమ్మయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కౌడగాని రాజేష్, టీయూడబ్ల్యూజే (హెచ్-143) అధ్యక్షులు సతీష్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలసాని దేవేందర్, మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జాతీయ సమన్వయకర్త గాండ్ల సుజాత, తెలంగాణ వాణి దినపత్రిక రిపోర్టర్లు మామునూరి సంపత్, మోటె చిరంజీవి, మొగిలి, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మా జోలికి వస్తే రాజకీయ సమాధి తప్పదు

మేమే డప్పులు కొడతాం.. దండోరా మోగిస్తాం
కోమటిరెడ్డి బ్రదర్స్‌కు మందల సామేలు హెచ్చరిక

**సూర్యాపేట,జూలై24(జై భీమ్ న్యూస్):**

జిల్లా కాంగ్రెస్ రాజకీయంలో తీవ్ర సంచలనం చోటుచేసుకుంది. తుంగతుర్తి కాంగ్రెస్ శాసనసభ్యుడు మందుల సామేల్ సొంత పార్టీకి చెందిన రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉమ్మడి నల్గొండ జిల్లా రాజకీయంలో కోమటిరెడ్డి సోదరుల వైఖరిని తప్పుబడుతూ ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతున్నాయి. మా జోలికొస్తే మీ రాజకీయ సమాధికి మేమే డప్పులు కొడతాం, మా దండోరా మోగుతుంది. అహంకార పూరితమైన రాజకీయాన్ని చావుదెబ్బ తీస్తాం‘ అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. నల్లగొండ జిల్లా ఎవరి రాజ్యమూ కాదని, ఇది శ్రమజీవుల జిల్లా అని స్పష్టం చేస్తూ, తనతో పాటు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రజల అభిమానంతోనే గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టామని ధీమా వ్యక్తం చేశారు. తన నియోజకవర్గంలో తనకు సమాచారం లేకుండా పర్యటించడంపై ఎమ్మెల్యే మందుల సామేల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తుంగతుర్తికి ఒక ఎమ్మెల్యే ఉన్నాడనే విషయం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి తెలియడం లేదు. స్థానిక శాసనసభ్యుడినైన నాకు తెలియకుండా నా నియోజకవర్గానికి ఎలా వస్తారు? కనీస ప్రోటోకాల్ పాటించరా?‘ అని ప్రశ్నించారు. కోమటిరెడ్డికి ఎస్సీ నియోజకవర్గాలంటే చిన్నచూపని, మాదిగలపై వివక్ష చూపిస్తున్నారని ఆరోపించారు. మాదిగలు ఎవరికీ బానిసలు కాదని స్పష్టం చేసిన ఆయన, ఇదే తరహా పద్ధతి కొనసాగితే ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తమ గౌరవానికి భంగం కలిగిస్తే ఊరుకునేది లేదని, అంతకు అంత ప్రతికారం తీర్చుకుంటామని సామేల్ హెచ్చరించారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిపై కూడా మందుల సామేల్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. గతంలో కాంగ్రెస్‌ను వీడి బీజేపీలోకి ఎందుకు వెళ్లారో రాజగోపాల్ రెడ్డి ముందుగా సమాధానం చెప్పాలని నిలదీశారు. మునుగోడు నియోజకవర్గంలో రాజగోపాల్ రెడ్డి తీరుపై తమకు పూర్తి రిపోర్టు వచ్చిందని వ్యాఖ్యానించారు. నాయకులు తమ నియోజకవర్గాలపై దృష్టి సారిస్తే మంచిదని, ఎస్సీ స్థానాలైన తమ సీట్లపై ఇతరుల పెత్తనం ఏంటని ఆయన తీవ్రంగా ప్రశ్నించారు. సూర్యాపేట జిల్లా నాగారం మండలం వర్ధమానుకోట గ్రామం 5 లక్షల రూపాయలతో నిర్మించిన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవంతో పాటు 12 లక్షల రూపాయల తో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సామ్యూల్ పాల్గొన్నారు. 6 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ఆరోగ్య స్వస్థత కేంద్రం ప్రారంభోత్సవం కార్యక్రమనికి ముఖ్య అతిదులుగా వచ్చి ప్రారంభోత్సవ కార్యక్రమం పాల్గొన్నారు. కార్యక్రమంలో వర్ధమాన్ కోట గ్రామ సర్పంచ్ బుచ్చి బాబు ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట బిక్షం ,మండల కాంగ్రెస్ నాయకులు మండల సర్పంచులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.

## తెలుగు రాష్ట్రాల్లో డ్రై పోర్టుల నిర్మాణం

**న్యూఢిల్లీ,జులై 24(జై భీమ్ న్యూస్):**

తెలుగు రాష్ట్రాల పారిశ్రామికాభివృద్ధి, ఎగుమతి-దిగుమతి రంగాలకు ఊతమిచ్చే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసిటీ, తెలంగాణలోని చిట్యాల వద్ద కొత్త డ్రై పోర్టుల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో ఉన్నట్లు వెల్లడించింది. ఇదే సమయంలో తెలంగాణలోని ఫతేపూర్ డ్రై పోర్టు ప్రాజెక్టుకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు స్పష్టం చేసింది. ఈ వివరాలను విజయవాడ లోక్‌సభ సభ్యుడు కేశినేని శివనాథ్ (చిన్ని) అడిగిన ప్రశ్నకు కేంద్ర ఓడరేవులు, నౌకాయానం, జలమార్గాల శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్ లిఖితపూర్వక సమాధానంలో వెల్లడించారు. పారిశ్రామిక ఉత్పత్తుల రవాణా వ్యయాన్ని తగ్గించడం, ఎగుమతులను వేగవంతం చేయడం, అంతర్జాతీయ లాజిస్టిక్స్ వ్యవస్థతో అనుసంధానం కల్పించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం డ్రై పోర్టుల విస్తరణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. దేశవ్యాప్తంగా కస్టమ్స్ (సీబీఐసీ) ఆధ్వర్యంలోని అంతర్-మంత్రిత్వ కమిటీ ఇప్పటికే ఎనిమిది కొత్త డ్రై పోర్టుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపిందని, మరో తొమ్మిది ప్రతిపాదనలు పరిశీలన దశలో ఉన్నాయని వెల్లడించారు. అందులో ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసిటీ, తెలంగాణలోని చిట్యాల ప్రతిపాదనలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు.డ్రై పోర్టుల ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన కొత్త మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రాలను గ్రీన్, బ్లూ, రెడ్ జోన్‌లుగా విభజించినట్లు మంత్రి వివరించారు. లాజిస్టిక్స్ విస్తరణకు అవకాశాలు ఎక్కువగా ఉన్న తెలంగాణను గ్రీన్ జోన్లో చేర్చి, డ్రై పోర్టు ఏర్పాటు కోసం అవసరమైన కనీస భూవిస్తీర్ణాన్ని ఏడు హెక్టార్ల నుంచి మూడు హెక్టార్లకు తగ్గించడం ద్వారా పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్‌ను బ్లూ జోన్లో ఉంచి, పారిశ్రామిక డిమాండ్ అధికంగా ఉన్న ప్రాంతాల్లో కొత్త డ్రై పోర్టులకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. డ్రై పోర్టుల ఆర్థిక సాధ్యతను దృష్టిలో ఉంచుకుని ఒకదానికొకటి 100 కిలోమీటర్ల పరిధిలో కొత్త గ్రీన్‌ఫీల్డ్ డ్రై పోర్టులకు అనుమతి ఇవ్వబోమని, అలాగే సముద్ర ఓడరేవుకు 200 కిలోమీటర్లకు మించిన దూరంలో ఉన్న ప్రాంతాల్లో రైల్వే అనుసంధానంతో కూడిన ఐసీడీల ఏర్పాటుకు ప్రాధాన్యం కల్పిస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ పరిణామంతో ముఖ్యంగా శ్రీసిటీ పారిశ్రామిక ప్రాంతంలో పనిచేస్తున్న దేశీయ, అంతర్జాతీయ పరిశ్రమలకు భారీ ఊరట లభించే అవకాశముంది. దిగుమతి, ఎగుమతి సరుకుల రవాణా వ్యయం తగ్గడంతో పాటు సరుకు రవాణా వేగవంతం కావడం, ఎగుమతుల పోటీతత్వం పెరగడం, కొత్త పెట్టుబడులు ఆకర్షించడానికి కూడా ఇది దోహదపడుతుందని పారిశ్రామిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి తెలుగు రాష్ట్రాల పారిశ్రామిక అవసరాలను పార్లమెంట్ వేదికగా కేంద్రం దృష్టికి తీసుకెళ్లిన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) చొరవను పారిశ్రామిక, వ్యాపార వర్గాలు స్వాగతిస్తున్నాయి. కేంద్ర పరిశీలనలో ఉన్న శ్రీసిటీ డ్రై పోర్టు ప్రతిపాదనకు తుది ఆమోదం లభిస్తే, ఆంధ్రప్రదేశ్ లాజిస్టిక్స్ రంగంలో మరో కీలక మైలురాయిగా నిలవనుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

## కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు రాజీనామా

న్యూఢిల్లీ,జులై 24(జై భీమ్ న్యూస్): కేంద్ర సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదించారు. ఆహారశుద్ధి పరిశ్రమలు, రైల్వేశాఖ సహాయ మంత్రిగా ఉన్న రవ్‌నీత్ సింగ్.. రాజ్యసభ ఎంపీగా పదవీకాలం జూన్‌లోనే పూర్తి కావడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. వచ్చే ఏడాది పంజాబ్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో (ంబబు౹పశ ఇ౹÷ఇబితిసీనిబ) ఆయన పోటీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ఆ రాష్ట్రంలో భాజపా బలోపేతానికి రవ్‌నీత్ సింగ్ కృషి చేస్తున్నారు. పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్ మనవడే రవ్‌నీత్ సింగ్. గత లోక్‌సభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీని వీడి భాజపాలో చేరిన ఆయన.. లుధియానా నుంచి పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం రాజస్థాన్ నుంచి రాజ్యసభకు నామినేట్ అయిన బిట్టూ పదవీకాలం పూర్తి కావడంతో తన మంత్రి పదవికి రాజీనామా చేశారు.

## డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు

ఉన్నతాధికారులకు సిఎం రేవంత్ అదేశాలు



**హైదరాబాద్,జులై 24(జై భీమ్ న్యూస్):**

డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు తీసుకురావాలని ఉన్నతాధి కారులను తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. డ్రగ్స్ నిరోధంపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నిరోధం, భద్రత కమిటీలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. విద్యా సంస్థల్లో డ్రగ్స్ నియంత్రణకు సంబంధించి ఆయా సంస్థల యాజమాన్యాలను బాధ్యులను చేయాలని స్పష్టం చేశారు. క్యాంపస్ లోపల డ్రగ్స్‌కు సంబంధించి ఏ ఘటనకైనా యాజమాన్యాన్నే బాధ్యులను చేయాలని సూచించారు. డ్రగ్స్ విషయంలో క్యాంపస్ బయట జరిగే యాక్టివిటీని గుర్తించి సమాచారాన్ని అందించే వ్యవస్థను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ÷ుద్యాసంస్థలకు అధికారంతో పాటు బాధ్యతను అప్పగించాలని తెలంగాణ సీఎం పేర్కొన్నారు. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను గుర్తించేందుకు యాజమాన్యాలు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకునేలా చూడాలని అన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం అందించేందుకు విద్యాసంస్థల ఆవరణలో టోల్ ఫ్రీ నెంబర్, ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. గుర్తించడం, మాన్పించడం, శిక్షించడం.. ఈ మూడు దశలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం తెలిపారు. డ్రగ్స్ స్వీకరించి పట్టుబడితే డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలించాలని అన్నారు. తరచూ పట్టుబడితే కఠినంగా శిక్షించే అంశాన్ని కూడా పరిశీలించాలని సూచించారు. డ్రగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించేందుకు అవసరమైతే చట్టాన్ని రూపొందించే అంశంపై అధ్యయనం చేయాలని అధికారులకు తెలంగాణ సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

## టూ వీలర్‌ను ఢీకొన్న లారీ

యువకుడు అక్కడికక్కడే మృతి

మహబూబాబాద్,జులై 24(జై భీమ్ న్యూస్): గూడూరు మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందగా, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. నర్సంపేట నుంచి మహబూబాబాద్ వైపు ఎర్రమట్టి లోడుతో వెళ్తున్న లారీ గూడూరు మండల కేంద్రంలో ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గూడూరు గ్రామ శివారులోని శివాలయం ఎస్సీ కాలనీకి చెందిన కే. విష్ణు అక్కడికక్కడే మృతిచెందాడు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. మృతుడు విష్ణు గత కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. రెండు రోజుల క్రితమే స్వగ్రామానికి వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న గూడూరు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పంచనామా నిర్వహించి, ప్రమాదానికి గల కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నమ్మకం లేకపోతే ఏ బంధం నిలవదు..!

వివాహ జీవితం సుఖంగా సాగాలంటే ప్రేమ, గౌరవం, నమ్మకం, క్షమ, సానుభూతి వంటి విలువలతో నిండిన అనుబంధం కావాలి. ఇందుకు సద్గురు ఇచ్చిన మార్గదర్శకాలు ఎంతో ఉపయోగపడతాయి. ఈ విలువలు జీవిత భాగస్వాముల మధ్య బంధాన్ని బలపరచడమే కాకుండా.. జీవితాన్ని సంతోషంగా జీవించడానికి ఉపయోగపడతాయి. వివాహం అనేది కేవలం ఒక సంప్రదాయ సంబంధం కాదు. సద్గురు ఏం చెబుతున్నారో తెలుసా..? వివాహం అనేది మన జీవితంలో మనకు తోడుగా ఉండే వ్యక్తిని ఎంచుకోవడమే. శారీరక, భావోద్వేగ, మానసిక, ఆర్థిక, సామాజిక అవసరాలను పూరించగల వ్యక్తి జీవిత భాగస్వామిగా ఉండాలి. ఈ బంధం నిశ్చలంగా నిలవాలంటే దానికి శ్రద్ధ అవసరం. ఏ బంధమైనా రోజురోజుకూ మారుతూ ఉంటుంది. మనం నిర్లక్ష్యం చేస్తే దూరమవుతుంది. కాబట్టి మన జీవిత భాగస్వామితో అనుబంధాన్ని ప్రేమగా, శ్రద్ధగా చూసుకోవాలి. ఒక మంచి వివాహ బంధానికి ముఖ్యమైన అంశం సంభాషణ. మనసులో ఉన్న విషయాలను బహిరంగంగా చెప్పుకోవడం ద్వారా భావోద్వేగాలు సమతుల్యతలో ఉంటాయి. ఇది ఇద్దరినీ దగ్గర చేస్తుంది. అలాగే ఒకరినొకరు గౌరవించడం కూడా ఎంతో అవసరం. వివాహం వల్ల మన వ్యక్తిత్వాన్ని కోల్పోవాల్సిన పని లేదు. ప్రతి వ్యక్తికీ తన సొంత అభిప్రాయాలు ఉంటాయి. అవి భిన్నంగా ఉన్నా.. గౌరవించాలి. ఆ గౌరవం బంధాన్ని నిలబెట్టే శక్తిగా ఉంటుంది. ఇక నమ్మకం గురించి చెప్పాలంటే.. అది లేకుండా ఎలాంటి సంబంధం నిలవదు. భర్తా భార్యల మధ్య పరస్పర నమ్మకం పెరిగేలా మాట్లాడుకోవాలి. ఒకరి నమ్మకాన్ని మరొకరు దెబ్బతీయకుండా జాగ్రత్త పడాలి. నమ్మకమే బంధాన్ని బలంగా ఉంచుతుంది. వివాహం అనగా ఒకరి ప్రపంచంలో మరొకరిని కలిపేసుకోవడం కాదు. ప్రతి ఒక్కరికీ వ్యక్తిగతంగా ఎదిగే అవకాశం ఉండాలి. కొన్ని విషయాల్లో స్వేచ్ఛ ఇవ్వడం ద్వారా బంధం మరింత ఆరోగ్యంగా మారుతుంది. మానవ సంబంధాల్లో మనుషుల మధ్య అంచనాలు, అబద్ధాలు, అపార్థాలు సాధారణం. అప్పుడు క్షమించగలగడం ఎంతో అవసరం. చిన్నచిన్న సమస్యల్ని పట్టుకొని బంధాన్ని బలహీనంగా మార్చుకోవద్దు. వ్యక్తిగత లక్షణాలను అంగీకరించగలగడం ద్వారా మన



హృదయంలో దయ, ప్రేమ పెరుగుతుంది. మన భాగస్వామిలో ఉన్న అసంపూర్ణతలను అంగీకరించగలగడం ద్వారా జీవితం మరింత సులభంగా సాగుతుంది. జీవిత భాగస్వామి చేసిన పనుల్ని బాధ్యతగా కాకుండా ప్రేమతో చూసుకోవాలి. మనకు చేయబడ్డ సహాయానికి కృతజ్ఞత చూపడం ద్వారా బంధం బలపడుతుంది. భార్యా భర్తలు ఒకే ఇంట్లో ఉన్నా.. కొన్ని ప్రత్యేకమైన సందర్భాలు కలిసి గడపడం అవసరం. కలిసి విహారయాత్రలు, భోజనాలు, లేదా మంచి సమయాన్ని గడపడం ద్వారా ప్రేమ మరింత పెరుగుతుంది. ఈ ప్రయాణంలో నవ్వు ఎంతో కీలకమైనది. ఒకరితో ఒకరు నవ్వుతూ మాట్లాడుకోవడం వల్ల మధ్యలో ఉండే ఒత్తిడులు పోతాయి. ఈ విధంగా సాన్నిహిత్యం పెరుగుతుంది. సద్గురు చెప్పిన ఈ సూచనలు వివాహ బంధాన్ని ప్రేమతో, శాంతితో నింపడానికి చాలా ఉపయోగపడతాయి. ఈ బంధం సాధారణంగా ఉండకూడదంటే, ఇద్దరూ ఒకరినొకరు అర్థం చేసుకునే మనసుతో, పరస్పర గౌరవంతో, క్షమించగల స్వభావంతో జీవించాలి. ఇలాంటి విలువలు ఉన్నప్పుడు మాత్రమే ఈ అనుబంధం బలంగా మారుతుంది.


## అరటి ఆకులో భోజనం దీని వెనుక అసలు కారణం ఇదే

మన సంస్కృతి ఆరోగ్యకరమైన జీవనశైలికి చిహ్నం. అరటి ఆకులో భోజనం తినడం అమృతంతో సమానమని నమ్ముతారు. ఇందులో ఉండే అనేక పోషకాలు ఆహార రుచిని పెంచుతాయట. దీని ప్రకారం, అరటి ఆకులపై భోజనం చేసేటప్పుడు కొన్ని ఆచారాలు పాటిస్తారు. దక్షిణాది రాష్ట్రాల్లో దాదాపు ప్రతి పండగ, వేడుకలో అరటి ఆకుల్లో భోజనం చేయడం కనిపిస్తుంది. పురాతన కాలం నుంచి అరటి ఆకులను వివిధ ఆచారాలు, వేడుకలు, రోజువారీ ఆహారంలో మనోళ్లు ఉపయోగిస్తున్నారు. మన సంస్కృతి ఆరోగ్యకరమైన జీవనశైలికి చిహ్నం. అరటి ఆకులో భోజనం తినడం అమృతంతో సమానమని నమ్ముతారు. ఇందులో ఉండే అనేక పోషకాలు ఆహార రుచిని పెంచుతాయట. దీని ప్రకారం, అరటి ఆకులపై భోజనం చేసేటప్పుడు కొన్ని ఆచారాలు పాటిస్తారు. ఆకులు కడగడం నుంచి చివరికి తినడం, ఆకులు మడతపెట్టడం వరకు కొన్ని ఆచారాలు ఉన్నాయి. తినడానికి ముందు అరటి ఆకుపై నీళ్లు చల్లడం శతాబ్దాల నాటి ఆచారం. దీనికి వివిధ కారణాలు ఉన్నాయి. అరటి ఆకులు సహజంగా కీటకాలు, సూక్ష్మజీవులను కలిగి ఉంటాయి. నీటితో చల్లడం, శుభ్రపరచడం వల్ల ఆకులపై ఉన్న కీటకాలు, సూక్ష్మజీవులు చనిపోతాయి. ఆకులపై దుమ్ము, ధూళిని తొలగించి శుభ్రంగా ఉంచడానికి కూడా ఇలా చేస్తారు. అంతేకాకుండా నీటిని చల్లడం వల్ల ఆకులు గట్టిపడతాయి. ఇలా చేయడం వల్ల తినేటప్పుడు ఆకులు చిరిగిపోవడం వంటి సమస్యలు ఉండవు. అంతేకాకుండా అరటి ఆకుపై నీరు చల్లడం చాలా పవిత్రమైన కార్యమని కూడా నమ్ముతారు. అరటి ఆకులో తిన్న తర్వాత దానిని లోపలికి మడతపెడతారు. అలా చేయడం ఆహారాన్ని తయారు చేసి వడ్డించిన వారికి గౌరవం చూపించే మార్గంగా పరిగణిస్తారు. కొన్నిసార్లు ఆహార అవశేషాలు ఆకు లోపలి భాగంలో ఉంటాయి. అందువల్ల ఆకును బయటి నుండి లోపలికి మడవటం వల్ల అవి జారి పోకుండా ఉంటాయి. అలాగే ఆకును లోపలికి మడతపెట్టడం వల్ల సూర్యరశ్మి దానిలోకి ప్రవేశించకుండా నిరోధిస్తుంది. దీనివల్ల అందులోని ఆహారం చెడిపోకుండా ఉంటుంది.



# మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే

శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యలు ముఖ్యంగా ఆర్థరైటిస్, కిడ్నీ సంబంధిత వ్యాధుల రూపంలో కనిపిస్తాయి. అధిక యూరిక్ యాసిడ్ కారణంగా జాయింట్లలో నొప్పులు, వాపులు మొదలవుతాయి. గ్రీన్ కలర్ ఫుడ్స్ దినచర్యలో భాగం చేస్తే ఈ సమస్యను సహజంగా నివారించవచ్చు. పాలకూరలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉన్న మెగ్నీషియం శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. పాలకూరను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలమైన పోషకాలు అందించడమే కాక.. ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహాయపడుతుంది. పచ్చి బఠానీలలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది శరీరానికి కావలసిన శక్తిని అందిస్తుంది. వీటిలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో తోడ్పడతాయి. గౌట్ వంటి సమస్యలను తగ్గించడానికి ఈ బీన్స్ చాలా ఉపయోగపడతాయి. గ్రీన్ టీ శరీరంలోని హానికరమైన వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఈ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆహ్లాదకరమైన రుచి యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో తోడ్పడతాయి. ప్రతిరోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. సెలరీలో ఉన్న పోషకాలు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది శరీరంలోని వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ఈ ఆకుకూర సహాయపడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ పండు శరీరానికి అవసరమైన ఎనర్జీ




అందించే ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరంలోని వ్యర్థ పదార్థాలను వెలుపలికి పంపడంలో సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించడానికి అవకాడో ఉపయోగపడుతుంది. ఆస్పరాగస్‌లో ఫైబర్, ప్యూరిన్లు సమతుల్యంగా ఉంటాయి. ఇది శరీరంలోని హానికరమైన పదార్థాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆస్పరాగస్ ను తగిన మోతాదులో తీసుకోవడం మంచిది. గ్రీన్ బీన్స్ లో ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి.. అందుకే ఇవి యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి.

## చీజ్ ఆరోగ్యానికి ఎంత మంచిదంటే..?



చీజ్ తో తయారు చేసే ఆహార పదార్థాలు ఎంతో రుచిగా ఉంటాయి. ఇంకా అలాగే చీజ్ కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. చీజ్ ను తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఈ చీజ్ ను మితంగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. చీజ్ లో క్యాల్షియం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకలను ధృడంగా ఇంకా ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. చీజ్ ను తీసుకోవడం వల్ల ఎముకలు గుళ్లబారడం ఇంకా ఎముకల పగుళ్లు వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. చీజ్ లో ప్రోటీన్ అనేది ఎక్కువగా ఉంటుంది. కండరాలను ఆరోగ్యంగా ఉంచడంలో, దేహ పుష్టికి ప్రోటీన్ అనేది ఎంతో సహాయపడుతుంది. అంతేకాకుండా చీజ్ లో విటమిన్ బి12, విటమిన్ ఎ, ఫాస్పరస్ ఇంకా జింక్ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడంలో, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఇలా చాలా రకాలుగా సహాయపడతాయి. అలాగే బరువు తగ్గడంలో కూడా చీజ్ మనకు సహాయపడుతుంది. ఈ చీజ్ లో క్యాలరీలు, ప్రోటీన్, కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉన్నప్పటికి దీనిని కొద్ది మోతాదులో తీసుకోగానే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఇంకా చీజ్ ను తీసుకోవడం వల్ల త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది. అందువల్ల మనం ఇతర ఆహారాలను తక్కువగా తీసుకుంటాము. ఇంకా అలాగే కొన్ని రకాల చీజ్ లు ప్రోబయాటిక్స్ ను ఎక్కువగా కలిగి ఉంటాయి. ఇవి పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇంకా జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేయడంలో దోహదపడతాయి. ఈ విధంగా చీజ్ మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని దీనిని తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కాబట్టి ఖచ్చితంగా చీజ్ ని తినండి. అనేక ఆరోగ్య ప్రయోజనాలని పొందండి.

## బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్లు తొలగిపోతాయా?



కిడ్నీలో రాళ్లుంటే బీరు తాగితే కరిగిపోతాయని కొన్ని సార్లు వింటుంటాం. ఇది ఎంత వరకు నిజం. బీర్ రాళ్లను కరిగిస్తుందా, రాళ్ళను పగొలగొట్టి వాటిని బయటకు పంపుతుందా? కానీ ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇది అతిపెద్ద అపోహ. కిడ్నీ మన శరీరంలో చాలా ముఖ్యమైన భాగం. ఇది మన శరీరంలోని టాక్సిన్స్‌ని తొలగించడానికి పని చేస్తుంది. కిడ్నీలో రాళ్ల వల్ల నొప్పి వస్తోందని, చాలా మంది ఆ రాళ్లను తొలగించుకోవడానికి బీరు తాగడం ప్రారంభిస్తారు. ఇప్పుడు బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్ల సమస్య తీరుతుందా అనే ప్రశ్న తలెత్తుతోంది. మరి ఈ విషయంలో అసలు నిజం ఏంటో ఇక్కడ తెలుసుకుందాం. ఇది కేవలం అపోహ మాత్రమేనని నిపుణులు చెబుతున్నారు. దీనికి సంబంధించి శాస్త్రీయ ఆధారం లేదు. అధ్యయనం ప్రకారం, బీర్ ఒక ఆల్కహాలిక్ డ్రింక్. ఇది ఒక మూత్రవిసర్జన, దీనిని తాగినప్పుడు సాధారణం కంటే ఎక్కువ మూత్రం ఉత్పత్తి అవుతుంది, ఇది చిన్న రాళ్లను బయటకు తీయడంలో సహాయపడుతుంది, అయితే ఇది ఇప్పటివరకు ఏ అధ్యయనంలో నిరూపించబడలేదు, అందుకే డాక్టర్ రోగికి బీర్ తాగమని సలహా ఇవ్వడు. సిఫార్సు చేయబడదు. రోగి కిడ్నీలో రాళ్ళను తొలగించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు బీర్ తాగడం ప్రారంభిస్తే, దాని పర్యవసానాలు తీవ్రంగా ఉండవచ్చు, అది వ్యసనానికి గురయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది, అయితే ఎక్కువ బీర్ తాగడం వల్ల మీ శరీరంపై ప్రతికూల ప్రభావం చూపే డీహైడ్రేషన్ కూడా వస్తుంది, మీ మూత్రపిండాలు దెబ్బతింటాయి. అయితే, మద్యం ఏ సందర్భంలోనైనా హానికరం. రెగ్యులర్ బీర్ తాగేవారిలో ఆక్సలేట్ కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. రక్తాన్ని శుద్ధి చేయడం, మూత్రాన్ని వడపోత చేయడం, తద్వారా వ్యర్థాలను బయటకు నెట్టివేయడం కిడ్నీల పని, అయితే ఆహారంలో క్యాల్షియం, పొటాషియం, మినరల్స్ అధికంగా ఉండటం వల్ల కిడ్నీల నుంచి వ్యర్థ పదార్థాలు పూర్తిగా తొలగిపోవు. తరువాత, ఈ వ్యర్థ పదార్థాలు క్రమంగా పేరుకుపోతాయి మరియు రాళ్ల రూపాన్ని తీసుకుంటాయి, దీనిని వైద్య భాషలో కిడ్నీ స్టోన్ అంటారు.

## వెల్లుల్లి పరిమితి దాటి తింటే అనారోగ్య సమస్యలు తప్పవు

వెల్లుల్లిని ఆయుర్వేదం ప్రకారం సర్వ రోగ నివారిణిగా పిలుస్తారు. ముఖ్యంగా వెల్లుల్లి లేకుండా ఏ భారతీయ వంటకం ఉండదంటే అతిశయోక్తి కానేకాదు. వెల్లుల్లి కేవలం రుచి కోసమే కాకుండా..ఆరోగ్యపరంగా కూడా చాలా లాభదాయకం. ప్రతి భారతీయుని కిచెన్‌లో తప్పకుండా లభించే పదార్థం వెల్లుల్లి, సాధారణంగా వెల్లుల్లిని తాలింపు కోసం లేదా వంటల రుచి కోసం ఉపయోగిస్తుంటారు. అయితే అంతకుమించిన ఆరోగ్య ప్రయోజనాలు వెల్లుల్లిలో దాగున్నాయి. అందుకే తల్లి చేసే మేలు వెల్లుల్లి కూడా చేయదంటారు. కానీ వెల్లుల్లిని మోతాదుకు మించి తినకూడదంటారు. పరిమితి దాటితే వెల్లుల్లితో అనర్థాలే ఎక్కువ. ఆ వివరాలు మీ కోసం..వెల్లుల్లిని ఆయుర్వేద శాస్త్రంలో ఆరోగ్య ఖజానాగా పిలుస్తారు. ఎందుకంటే వెల్లుల్లిలోని పోషక పదార్థాలు చాలా ఎక్కువ. ఇందులో విటమిన్ బి1, కాల్షియం, కాపర్, పొటాషియం, ఫాస్పరస్, ఐరన్ వంటి న్యూట్రియంట్లు ఉన్నాయి. అయితే మోతాదు దాటకూడదు. వెల్లుల్లి మోతాదు దాటి తినడం వల్ల ఛాతీలో మంట సమస్య ఏర్పడుతుంది. దీనికి కారణం వెల్లుల్లిలో ఎసిడిక్ కాంపౌండ్ ఎక్కువగా ఉండటం. ఈ మంట చాలా సందర్భాల్లో భరించలేకుండా ఉంటుంది. వెల్లుల్లితో రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. అందుకే లో బీపీ రోగులు వెల్లుల్లి తీసుకోకూడదు. వెల్లుల్లి అతిగా తీసుకుంటే హైపర్ టెన్షన్ సమస్య ఏర్పడవచ్చు. శరీరంలో విపరీతమైన అలసట ఉంటుంది. వెల్లుల్లి స్వభావం వేడి చేసేది కావడంతో వేసవిలో వెల్లుల్లికి దూరంగా ఉండాలి. చలి సంబంధిత సమస్యలున్నప్పుడు వెల్లుల్లి తినడం చాలామందికి అలవాటు. ఆరోగ్యానికి ఎంతమంచిదైనా సరే రోజుకు 1-2 రెమ్మలకు మించి తినకూడదు. అదే పనిగా వెల్లుల్లి తింటే నోటి దుర్వాసన కూడా వస్తుంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## వారణాసి' టైటిల్ వివాదానికి ఫుల్ స్టాప్.. కుదిరిన సయోధ్య



**మహేశ్-రాజమౌళి సినిమాకు 'వారణాసి' టైటిల్ ఖరారు**

**టైటిల్‌పై హక్కులను స్వచ్ఛందంగా వదులుకున్న దర్శకుడు సుబ్బారెడ్డి**

**అభిమాన నటుడు, దర్శకుడి కోసమే ఈ నిర్ణయమని సుబ్బారెడ్డి వెల్లడి**

**2027 ఏప్రిల్ 7న సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు**

సూపర్ స్టార్ మహేశ్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ప్రతిష్టాత్మక చిత్రానికి సంబంధించి ఒక కీలక అడ్డంకి తొలగిపోయింది. ఈ సినిమా కోసం పరిశీలిస్తున్న 'వారణాసి' టైటిల్‌పై నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. ఈ టైటిల్‌ను గతంలోనే తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో రిజిస్టర్ చేయించుకున్న దర్శకుడు సుబ్బారెడ్డి, చిత్ర యూనిట్ కోరిక మేరకు దానిని స్వచ్ఛందంగా వదులుకున్నారు.వివరాల్లోకి వెళ్తే, మహేశ్-రాజమౌళి ప్రాజెక్ట్ కోసం 'వారణాసి' అనే టైటిల్‌ను ఖరారు చేయాలని భావించినప్పటికీ, అది అప్పటికే సుబ్బారెడ్డి పేరు మీద నమోదై ఉంది. అయితే, ఈ భారీ చిత్రం పట్ల తనకున్న అభిమానంతో ఆయన ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా టైటిల్ హక్కులను వదులుకుంటున్నట్లు ప్రకటించారు. తెలుగు చలనచిత్ర దర్శకుల సంఘం మాజీ అధ్యక్షుడు వీరశంకర్, నిర్మాతల మండలి ప్రధాన కార్యదర్శి టి. ప్రసన్న కుమార్ సమక్షంలో ఆయన ఈ నిర్ణయాన్ని అధికారికంగా వెల్లడించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. "నా అభిమాన నటుడు మహేశ్ బాబు, అంతర్జాతీయ ఖ్యాతి గడించిన దర్శకుడు రాజమౌళి కలయికలో వస్తున్న చిత్రానికి టైటిల్ ఇచ్చే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను" అని తెలిపారు. ఆయన ఉదారత పట్ల చిత్ర పరిశ్రమలో ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. కె.ఎల్. నారాయణ, ఎస్.ఎస్. కార్తికేయ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

## ఏఐజీ ఆసుపత్రిలో బాలకృష్ణ.. సర్జరీ సక్సెస్

**షూటింగ్ సమయంలో గాయపడటంతో అవసరమైన సర్జరీ**

**మూడు గంటల పాటు కొనసాగిన శస్త్రచికిత్స**

**ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నారని తెలిపిన వైద్యులు**

ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మోకాలికి శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది. హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో వైద్యులు ఆయనకు సుమారు మూడు గంటల పాటు ఈ ఆపరేషన్ నిర్వహించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, కోలుకుంటున్నారని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.కొన్ని రోజుల క్రితం ఒక సినిమా షూటింగ్ సమయంలో బాలకృష్ణ ఎడమ మోకాలికి గాయమైంది. దీంతో ఆ ప్రాంతంలో రక్తం గడ్డకట్టి, వాపు వచ్చింది. వైద్య పరీక్షలు నిర్వహించగా, మోకాలి కండరాల్లో చీలిక ఏర్పడినట్లు తేలింది. ఈ నేపథ్యంలో వైద్యులు ఆయనకు శస్త్రచికిత్స చేయాలని సూచించారు.దీంతో గురువారం ఆయన ఆసుపత్రిలో చేరగా, వైద్య బృందం విజయవంతంగా సర్జరీ పూర్తి చేసింది. ఈ వార్త తెలియడంతో ఆయన అభిమానులు, సినీ ప్రముఖులు బాలకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు. ఆయన పూర్తి ఆరోగ్యంతో తిరిగి రావాలని సోషల్ మీడియా వేదికగా సందేశాలు పంపుతున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.




# రామాయణంలో సీతగా సాయి పల్లవి.. బుల్లితెర సీత దీపిక చిఖాలియా స్పందన

**నితేశ్ తివారీ రామాయణంలో సీత పాత్ర పాత్ర పోషిస్తున్న సాయి పల్లవి**

**సాయి పల్లవి అద్భుతమైన నటి అన్న దీపిక చిఖలియా**

**రణబీర్ కపూర్ కూడా అద్భుత నటుడు అని కితాబు**

నితేశ్ తివారీ రామాయణం చిత్రంలో టాలీవుడ్ నటి సాయి పల్లవి సీత పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రామానంద్ సాగర్ బుల్లితెర రామాయణంలో సీత పాత్రలో అమరిన దీపిక చిఖాలియా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు."రణబీర్ కపూర్, సాయి పల్లవి ఇద్దరూ చాలా మంచి నటులు. సాయి పల్లవి పని చూశాను. ఆమె అద్భుతమైన నటి. రణబీర్ కూడా అద్భుత నటుడు. ఇద్దరూ తమ పాత్రలను అందంగా చూపిస్తారని నాకు నమ్మకం ఉంది" అని దీపిక చిఖలియా అన్నారు. దీపిక చిఖాలియా 1987లో రామానంద్ సాగర్ టీవీ 'రామాయణం'లో సీత పాత్రలో నటించి భారతీయుల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించారు. నితేశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ రామాయణం పార్ట్-1 దీపావళి సందర్భంగా విడుదల కానుంది. ఈ చిత్రం భారీ బడ్జెట్ ప్రాజెక్టుగా రూపొందుతోంది. దీపిక చిఖలియా వ్యాఖ్యలు సాయి పల్లవి అభిమానుల్లో ఉత్సాహం నింపాయి.







## కంబోడియాపై తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న ఏంజెలీనా జోలీ

హాలీవుడ్ ప్రముఖ నటి, మానవతావాది ఏంజెలీనా జోలీ కంబోడియా-సరిహద్దు ఘర్షణకు ఏడాది పూర్తైన సందర్భంగా భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నారు. తన దత్తపుత్రుడు మాడాక్స్ జన్మించిన దేశమైన కంబోడియా తనకు, తన కుటుంబానికి ఎప్పటికీ ప్రత్యేకమని తెలిపారు.ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె చేసిన పోస్టులో, "ఏడాది క్రితం కంబోడియా సరిహద్దు ప్రాంతంలో ఘర్షణలు చెలరేగి వేలాది మంది ప్రజల జీవనాన్ని అస్తవ్యస్తం చేశాయి. ఇప్పటికీ దాదాపు 30 వేల మంది తమ ఇళ్లకు తిరిగి వెళ్లలేక అంతర్గత నిరాశ్రయులుగా జీవిస్తున్నారు" అని పేర్కొన్నారు.కంబోడియాతో తమ కుటుంబానికి రెండు దశాబ్దాలకుపైగా అనుబంధం ఉందని, అక్కడే తమ ఇల్లు ఉందని జోలీ వెల్లడించారు. స్థానిక బృందంతో కలిసి ప్రకృతి పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. తమ మాడాక్స్ ఫౌండేషన్ ప్రధాన కార్యాలయం కూడా ఇటీవల ఘర్షణలు జరిగిన సరిహద్దు ప్రాంతంలోనే ఉందని చెప్పారు.ఘర్షణలు ప్రారంభమైన సమయంలో తమ సంస్థ సిబ్బంది, వారి కుటుంబాలను అక్కడి నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సి వచ్చిందని, శాంతియుత ప్రాంతాలు ఎంత వేగంగా ఘర్షణలకు కేంద్రంగా మారతాయో ఈ ఘటన మరోసారి గుర్తు చేసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు."కంబోడియా, అక్కడి ప్రజల ఆత్మస్థైర్యం, ఆప్యాయత నాకు ఎంతో ఇష్టం. ప్రస్తుతం మా కార్యక్రమాలు తిరిగి ప్రారంభమైనప్పటికీ, ఇంకా స్వగ్రామాలకు చేరుకోలేక ఎదురుచూస్తున్న ప్రతి కుటుంబం పట్ల నా మనసు ఉంది" అని జోలీ పేర్కొన్నారు.ఏంజెలీనా జోలీ ఆస్కార్, టోనీ, గోల్డెన్ గ్లోబ్ సహా పలు అంతర్జాతీయ పురస్కారాలను అందుకున్నారు. నటిగా మాత్రమే కాకుండా పర్యావరణ పరిరక్షణ, విద్య, మహిళల హక్కులు, శరణార్థుల సంక్షేమం వంటి అంశాల్లో కూడా విశేష సేవలందిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి శరణార్థుల ఉన్నత కమిషనర్‌కు ప్రత్యేక దూతగా పనిచేసిన ఆమె, ప్రపంచవ్యాప్తంగా శరణార్థుల శిబిరాలు, యుద్ధ ప్రభావిత ప్రాంతాలను సందర్శిస్తూ మానవతా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు.